
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 25, జనవరి 2025 16 పేజీలు







## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

8వ పేజీలో...

# దారులన్నీ.. దర్గా వైపే..







పాలకవీడు, జనవరి 24 (ప్రభాతవార్త): దారులన్నీ.. జాన్ పహాడ్ దర్గా వైపే చూశాయి. దర్గా ఉర్సు మహోత్సవానికి గతం కంటే రెట్టింపుగా భక్తజనం పోటెత్తారు. దర్గా పరిసర ప్రాంతాలతో పాటు చుట్టూతా దర్గాకు వచ్చే నలువైపులా ఉన్నదారులన్నీ జనంతో నిండిపోయింది. జయహో జాన్ పహాడ్ సైదన్నా... జయహో అంటూ భక్తజనం గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. లక్షలాది భక్తుల నడుమ మహా జనజాతరగా ఉర్సు మహోత్సవం అంగరంగ వైభవంగా సాంప్రదాయబద్ధంగా జరిగింది. జనం దేవుడు జాన్ పహాడ్ సైదున్నకు శుక్రవారం మహాజన పట్టాభిషేకం జరిగింది. ఉర్సు ఉత్సవాలలో ప్రధానఘట్టమైన గంధోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. చందన ఖానాలో హైదరాబాద్ వక్ఫ్ బోర్డు నుంచి తెచ్చిన పవిత్ర గంధ కలశాల తో పాటు దర్గా ముజావర్ జానీ బాబా గృహము నుంచి వచ్చిన గంధకలశాలను కలిపి మత పెద్దల సమక్షంలో మంత్రి ఉత్తమ్, ప్రజాప్రతినిధులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.

2లో..

### అంగ రంగవైభవంగా జాన్ పహాడ్ ఉర్సు మహోత్సవం

జాన్ పహాడ్ ఉర్సు మహాజన జాతరకు జనం పోటెత్తారు. ఉర్సు మహోత్సవం అంగరంగ వైభవంగా, సాంప్రదాయబద్ధంగా జరిగింది. జనం దేవుడు జాన్ పహాడ్ సైదన్నకు శుక్రవారం మహాజన పట్టాభిషేకం జరిగింది ఉర్సు ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన గంధోత్సవ కార్యక్రమాన్ని మంత్రి ఉత్తమ లాంఛనంగా ప్రారంభించారు పవిత్ర గంధ కలశాలతో మత పెద్దల సమక్షంలో మంత్రి ఉత్తమ్ తో ప్రజాప్రతినిధులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం గంధ కలశాన్ని తలపై ధరించి అశేష భక్త జనం నడుమ ఊరేగింపుగా తరలి వెళ్లారు. దర్గాలో జాన్ పాక్ షహీద్ మొహిముద్దీన్ షా సమాధులపై దటీలు కప్పి గంధాన్ని ఎక్కించారు. అనంతరం దర్గా పూజారి జాని బాబా నమాజు తదితర క్రతువులు ముగించి జాన్ పహాడ్ సైదన్న దర్శనానికి అనుమతించారు.

**గందోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్**

# మల్టీ లెవల్ మార్కెటింగ్‌పై.. ఫోకస్

**సాంకేతికతతో పెరుగుతున్న సైబర్ మోసాలు**

**అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీస్ శాఖ**

**అవగాహన కల్పిస్తున్నప్పటికీ మోస పోతున్న వైనం**

**అవసరం లేని లింకులు క్లిక్ చేయవద్దని ప్రచారం చేస్తున్న పోలీసులు**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సాంకేతికత వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వినియోగం కూడా అదే రీతిలో కొనసాగుతుంది. కొన్ని సందర్భాల్లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి కొన్ని సందర్భాల్లో నష్టాలకు గురిచేస్తుంది. పోలీస్ శాఖ సైబర్ మోసాలపై పై

2లో..



# గ్రామసభల్లో.. తప్పని గలాట



2లో..

### తప్పుల తడకగా అర్హుల జాబితాలు

భువనగిరి, ప్రభాతవార్త : తప్పుల తడకగా అర్హుల జాబితాలు నెలకొనడంతో చివరి రోజైన శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అనేక గ్రామసభల్లో లబ్ధిదారులు సభావేదికలపై దూసుకువచ్చి అధికారులను నిలదీశారు. ఆలేరు మండలం కొలనుపాక, తుర్క పల్లి మండలంలో మాదాపురం, రాజాపేట మండలంలో చల్లూరు, రాజాపేట, బీబీనగర్ మండలంలో జైనపల్లి, వలిగొండ మండలంలో జాలుకాలువ, వెల్వర్తి, వేములకొండ, చౌటుప్పల్



మండలం, మర్కాపురంతో పాటు గుండాల మండలంలో నిర్వహించిన గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులు తమ పేర్లు ఎలా గల్లంతు చేస్తారంటూ నిలదీయంతో గతంలో ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరణలో భాగంగా చేసుకున్న ధరఖాస్తులనే చదువుతున్నారే తప్ప అర్హుల వివరాలను వెల్లడించకుండానే దాటవేసే ధోరణి ప్రయత్నాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తతల నడుమ గ్రామసభలు నిర్వహించాల్సిన దుస్థితి

- -సభావేదికలపై దూసుకువచ్చిన దరఖాస్తుదారులు
- -నిలదీతల పర్వం మధ్య ముగిసిన గ్రామసభలు
- -అధికారులకు తప్పని నిరసన సెగలు
- -జిల్లాలో 71,090 దరఖాస్తుల స్వీకరణ
- -రేషన్‌కార్డుల కోసం 26,900
- -ఇండ్ల మంజూరు కోసం 30,840
- -రైతు భరోసా కోసం 2650
- -ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 10,700ల దరఖాస్తులు

# దారులన్నీ.. జాన్ పహాడ్ దర్గా వైపే

**(మొదటి పేజీ తరువాయి..)**

దర్గా పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుతా దర్గాకు వచ్చే నలువైపులా ఉన్న దారులన్నీ జనంతో నిండిపోయాయి. జయహో జాన్ పహాడ్ సైదన్నా... జయహో అంటూ భక్తజనం గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. అశేష జనవాహిని నడుమ నిర్వహించిన గంధం ఊరేగింపు సజావుగా, విజయవంతంగా పూర్తి అవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. వేలాదిమంది భక్తులు గురువారం అర్ధరాత్రి నుంచి దర్గా వద్దకు చేరుకున్నారు. అంతకుముందు అశ్వాల పై పవిత్ర గంధ కలశాలను ఉంచి జాన్ పహాడ్, చెరువు తండా, కల్మెట్ తండా గ్రామాలలో వీధి వీధి నా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు సమయంలో గంధాన్ని తాకేందుకు భక్తులు భారీగా ఎగబడగా స్వల్ప తొక్కిసలాట జరిగింది. పవిత్ర గంధ కలశాన్ని తాకితే పుణ్యం వస్తుందని, సంతాన ప్రాప్తి లభిస్తుందని ఇంట్లో ఉంచుకుంటే దయ్యాలు, భూతాలు దరి చేరవని, సిరి సంపదలు కలిసి వస్తాయని కలశాలను అందుకోవడానికి భక్తులు విశ్వ ప్రయత్నాలు చేశారు. భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి తడి ,మడి దుస్తులతో దర్గా చుట్టు పొనసరం పట్టడం, ఉగ్రం ఊగడం తో పైనున్న సైదులు బాబా ఆవహించి, కోరికలు తీర్చి దీవిస్తారని వారి నమ్మకం. పడవలపై భక్తులు రాక. సైదన్న ఉర్సు వేడుకలకు ఆంధ్ర రాష్ట్రం నుంచి భక్తులు పడవలపై వచ్చారు. కృష్ణపట్టే గ్రామాలైన రాంపురం, పొందుగల, కాల్వపాడు, కొత్తూరు, దాచేపల్లి, తంగేడు తదితర గ్రామాల నుంచి



భక్తులు తరలివచ్చారు. దర్గాలో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక పూజలు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ, జడ్పిటిసీలు గోపాల్, మాలత్ బుజ్జి మోతిలాల్ నాయక్ ఎన్ వి సుబ్బారావు, నాగిరెడ్డి తదితరులు దర్గాలో మంత్రితోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సౌకర్యాలు కల్పనలో వక్ఫ్ బోర్డు వైఫల్యం. ఉర్సు ఉత్సవానికి భారీగా భక్తులు రావడంతో దర్గా వద్ద సౌకర్యాలు కల్పనలో వక్ఫ్ బోర్డు విఫలమవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు శాఖల అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ, భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించకపోవడంతో దుమ్ము, దూళి మధ్యన వంటలు చేసుకుని ఆరగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాట్లు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు కలగకుండా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం భక్తులకు 8 ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. దాదాపు 40 తాత్కాలిక బాత్రూంలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. దర్గా పరిసర రహదారులన్నీ దుమ్ము ధూళి లేకుండా నిరంతరం ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించారు. వివిధ శాఖల ప్రత్యేక శిబిరాలు. దర్గా వద్ద మూడు రోజులపాటు జరిగే ఉర్సు వేడుకలకు హాజరైన భక్తుల సౌకర్యం రెవెన్యూ, పోలీస్, వక్ఫ్ బోర్డు, వైద్య ఆరోగ్యశాఖ, అగ్ని మాపక, ఎక్సైజ్, ట్రాన్స్కో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖలు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించారు. పటిష్ట బందోబస్తు. ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది . కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బందోబస్తు ఏర్పాటు తో పాటు దర్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడం తో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఉత్సవానికి హాజరైన ప్రముఖులు. జాన్ పహాడ్ సైదన్న ఉర్సు ఉత్సవానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. వీరికి వక్ఫ్ బోర్డు అధికారులు ఘన స్వాగతం పలికారు.

దర్గా పూజారి జానీ బాబా దర్గా సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి బాబా సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .వారితోపాటు సూర్యాపేట డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కోటాచలం, హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, సిఐ చరమందరాజు, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, పాలక వీడు తాసిల్దారు కమలాకర్, ఎంపీడీవో లక్ష్మి, డెక్కన్ సిమెంట్స్ సిజిఎం నాగమల్లేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి తప్పిడి నాగిరెడ్డి తన్నీరు మల్లికార్జునరావు, మంజు నాయక్, సైదా నాయక్, మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ మార్కెటింగ్‌పై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎగ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విద్యార్థులు, యువత, ప్రజలను చైతన్య పరుస్తుంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి బుధవారము సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఆన్లైన్ సాంకేతికతను ఉపయోగించుకొని సైబర్ మోసగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఆశకు పోతున్న ప్రజలు సైబర్ కేటుగాళ్ల మాయలో పడిపోతున్నారు. దీంతో ఖాతాల్లో పైకాన్ని సైబర్ మోసగాళ్లు సాంకేతికత సహకారంతో డ్రా చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే పోలీస్ శాఖ అధికారులు సైబర్ మోసాలపై విస్తృత ప్రచారము నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలుచోట్ల అక్కడక్కడ సైబర్ మోసాలకు పలువురు గురవుతున్నారు. అమాయకులు, నిరక్షరాస్యులు, మహిళలు, సాంకేతికతపై అవగాహన లేని వారిని లక్ష్యంగా పెట్టుకొని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. చదువుకొని వారు కాకుండా విద్యావంతులు కూడా సైబర్ మోసగాళ్ల మోసాలకు గురవుతున్నారు. వాట్సాప్ ఫేస్బుక్ మ్యాట్రిమోనీ ఓఎల్ఎక్స్ తదితర ఆన్లైన్ యాప్ల ఫోన్ లోకి వచ్చే మెసేజ్ లింకులు ఈమెయిల్ తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఎంత అప్రమత్తంగా ఉండాలనుకున్నప్పటికీ ఏదో ఒక సందర్భంలో మోసపోక తప్పడం లేదు. సూర్యాపేట జిల్లాలో ఎక్కడో ఒకచోట ప్రతిరోజు సైబర్ మోసగాళ్ల వలలో ఎవరో ఒకరు చిక్కుకుంటున్నారు. పోలీస్ శాఖ అధికారులు ఎన్ని రకాల సూచనలు ఇస్తున్నప్పటికీ పెడచెవిన పెట్టి అత్యాశకు పోయి డబ్బు నష్టపోతున్నారు. సూర్యాపేట జిల్లాలో 2024 సంవత్సరంలో సుమారు 2000 కేసులు సైబర్ మోసాలు కింద నమోదయ్యాయి. ఖాతాల్లో డబ్బులు కట్ అయితే వెంటనే అప్రమత్తమై టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని పోలీస్ శాఖ అధికారులు అవగాహన సదస్సులో ప్రజలకు వివరిస్తున్నారు. అయినప్పటికీ అత్యాశ బాధితుల పాలిట శాపంగా తయారైంది. ఖాతాల్లో ఉన్న పైకము హ్యాకర్ చేతికి వెళ్లకుండా పాటించాల్సిన పద్ధతులను పోలీస్ శాఖ అధికారులు వివరిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కొంతమేరకు ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన ఏర్పడిన నేపథ్యంలో సైబర్ కేటుగాళ్లు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పై దృష్టి పెట్టి మోసాలకు పాల్పడుతున్నారు. చైన్ సిస్టం మార్కెటింగ్ పేరుతో వాట్సాప్ టెలిగ్రామ్ ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు జారీ చేసి అమాయకులను మోసం చేస్తున్నారు. మల్టీ లెవెల్ ల్ మార్కెటింగ్ స్కీములను నడిపే కేటుగాళ్లు ఎక్కువమంది విదేశాల్లోనే ఉండి పిరమిడ్ రాకెట్ నడుపుతున్నట్లు సమాచారం. భారీ లాభాలతో అమాయకులను నష్టపరుస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల జాగ్రత్త వహించాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. అనుమానా స్పద ప్రకటనలు వెబ్ లింకులు ఏపీకే ఫైల్స్ జోలికి వెళ్లవద్దని మోసపూరిత ప్రకటనలు సైబర్ మోసానికి గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా ఎలాంటి లోన్ యాప్ లను ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవద్దని కస్టమ ర్ కేర్ నెంబర్లకు గూగుల్ సెర్చ్ చేయవద్దని పేర్కొంటున్నారు. తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి పాస్వర్డ్ ఓటిపి పిన్ నెంబర్లు అడిగితే చెప్పవద్దని పేర్కొంటున్నారు. ఫేస్బుక్ వాట్సప్ తెలియని వ్యక్తులు చేసే వీడియో కాల్స్ కు స్పందించవద్దని తెలియని వారికి వివరాలు చెప్పవద్దని సూచిస్తున్నారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఎలాంటి వివరాలను అందజేయవద్దన్నారు. ఈ మధ్యకాలంలో కోదాడ , సూర్యాపేట ప్రాంతంలో పలువురు సైబర్ మోసాలకు గురైన వార్తలు వెలుగులోకి వచ్చాయి. కోదాడలో ప్రైవేట్ జాబ్ చేసే వ్యక్తి కి సైబర్ మోసగాళ్లు వాట్సప్ ద్వారా పరిచయం చేసుకొని మోసాలకు గురైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. సూర్యాపేటలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది ఇలా ఉండగా డిజిటల్ అరెస్ట్ పేరుతో కూడా ఖాతాల్లో ఉన్న పైకాన్ని సైబర్ మోసగాళ్లు డ్రా చేసుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. మొదటగా వ్యక్తికి కొరియర్ సర్వీస్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఆ తర్వాత రకరకాల విషయాలను తెలియపరచి సదరు వ్యక్తి ఖాతాలో ఉన్న డబ్బంతా మాయం చేస్తున్నారు. ఈ విషయమై పోలీస్ శాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అవగాహన సదస్సులు నిర్వహించి కళాబృందాలతో ప్రదర్శనలు ఇప్పించి ప్రతి ఒక్కరి ని చైతన్యపరిచి సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఇన్వెస్ట్మెంట్ పేరుతో సైబర్ మోసాలు కూడా జరుగుతు న్నాయి . వాట్సప్ ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా సదర్ వ్యక్తికి ఆన్లైన్ లింకులు పంపిస్తారు. లింకు క్లిక్ చేసి అందులో వచ్చే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సదరు వ్యక్తులు నుండి వివరాలను తెలుసుకొని ఖాతాల్లోని పైకాన్ని సైబర్ మోసగాళ్లు స్వాహా చేస్తున్నారు. ఇన్వెస్ట్మెంట్ పేరుతో కూడా సైబర్ మోసాలు జరుగుతుండడంతో కేంద్ర హోంశాఖ అప్రమత్తయింది. ఈ క్రమంలో సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా పెద్ద ఎత్తున సైబర్ క్రైమ్ లో నివారణకు ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రతి ఒక్కరు సైబర్ మోసగాళ్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# గ్రామసభల్లో తప్పని గలాట

**(మొదటి పేజీ తరువాయి..)**

నెలకొంది. గుండాల మండలం వంగాల గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే పర్యటనకు ముందు ఆ గ్రామస్థానికులు కొంతమంది అధికారులు ప్రకటించిన ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో అవకతవకలు జరిగాయని, తమ గ్రామంలో అత్యధిక జనాభా షెడ్యూల్ కులాలకు చెందిన సామాజిక వర్గమే ఉన్నామంటూ, తమకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అప్రమత్తం అయిన పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. విషయాన్ని గమనించిన స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బాధితులను దగ్గరకు పిలువుకుని అర్హులైన వారందరికి ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు న్యాయం చేస్తామని హామీని ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. వలిగొండ మండలంలో అధికార పార్టీ నాయకులే అర్హులైన లబ్ధిదారుల పేర్లు ఎలా గల్లంతు చేశారని, ఏకంగా అధికారులను నిలదీయడంతో పాటు వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలు చేయడంలో భాగంగా గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో అనేక నిరసనల పర్వం కొనసాగుతూనే ఉన్నాయి. చివరి రోజు సైతం అనేక గ్రామాల్లో పోలీసుల పహారా నడుమ గ్రామసభలు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. కనీసం గుడిసె లేని కుటుంబాలకు ఇండ్ల మంజూరి జాబితాలో నిజంగానే చోటు దక్కని పరిస్థితులు జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. పరిస్థితిని గమనించి లబ్ధిదారుల వివరాలను వెల్లడించకుండానే గతంలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన ధరఖాస్తులను చదివి గ్రామాల్లో అధికారులు పరిస్థితిని చక్కదిద్దాల్సిన వాతావరణం చోటుచేసుకుంది. జిల్లాలో 17 మండలాల పరిధిలో 428 గ్రామసభలు, 104 వార్డుసభలు నిర్వహించడంతో పాటు రేషన్‌కార్డుల కోసం 26,900, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం 30,840, రైతు భరోసా కింద 2650 ధరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 10,700ల ధరఖాస్తుల చొప్పున ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. ఆదివారం లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మరో 24 గంటలు గడిస్తే అర్హులైన లబ్ధిదారులకు ఏ మేరకు లబ్ధిచేకూరేలా కసరత్తు చేసి గ్రామసభల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటారో వేచి చూడాల్సిందే.

# ఇది మంజూరి జాబితా కాదు..అందోళన చెందవద్దు

**-మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్**

మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త




ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కొరకు లబ్దిదారులతో రూపొందించిన ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు స్వీకరించిందే ప్రజాపాలన గ్రామసభలని, ఈ సభల్లో అయా జాబితాలను చదివి వినిపించే ప్రజాభిప్రాయాన్ని స్వీకరిస్తారే తప్ప ఇది మంజూరి జాబితా కాదని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో జరిగిన గ్రామసభల్లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల నిర్వహణ, అవసరమైన ఏర్పాట్లు ముసాయిదా జాబితాల పరిశీలన, కొత్తగా దరఖాస్తుల స్వీకరణ తదితరములను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26 నుండి అమలు చేయనున్నపై నాలుగు పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లు నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. అనంతరం సంబంధిత అధికారులు వారి పేర్లను గ్రామ సభలో చదివి ప్రజలకు వినిపించి అర్హులు, అనర్హులను గుర్తించామని తెలిపారు. ఇంకా దరఖాస్తులు చేయదలుచుకున్న వారు గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వాలని, గ్రామసభకు రాని వారు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గాని, మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఇవ్వవచ్చున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకొని ఈ పథకాల నిర్వహణ నిరంతరం ప్రక్రియ అని, జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి అందోళణ చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు, మండల ప్రత్యేకాధికారి దేవ్‌సింగ్, ఎంపిడిఓ శేషగిరిశర్మ, గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ.**

**పెద్దవూర జనవరి 24 ప్రభాతవార్త** ప్రజా ఉద్యమాల సారధి సిపిఎం రాష్ట్ర 4వ మహా సభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని 25న గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో మహాసభల జయ ప్రధాని కాంక్షిస్తూ ఇంటింటికి కరపత్రం ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజా సమస్యల పరిస్థితి ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వాటి పరిష్కారం కోసం మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నామని అన్నారు. రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి కావాలంటే వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి కావాలని విద్య వైద్యం ఉపాధి అందరికి అందుబాటులోకి రావడం, గ్రామాల్లో పట్టణాల్లో మౌలిక వసతుల సాధన కోసం ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు. సిపిఎం కష్టజీవుల గొంతుకగా రాష్ట్రంలో ఎక్కడ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజల పక్షాన నికరంగా నిలబడి అనేక సమరశీల ఉద్యమాలు నడిపిన చరిత్ర ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఇతర వాగ్దానాలను కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 3వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ ప్రజా సంపదను కొద్దిమంది స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రజాతంత్ర హక్కులను పాతర వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద విధానాల పైన ప్రజల్ని సమీకరించి పోరాడుతామని అన్నారు. ఈ మాసభల్లో విద్యార్థి యువజన మహిళ రైతాంగా, కార్మిక, వృత్తిదారుల కవిత వర్గాల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, మండల నాయకులు తరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి విద్యార్థులతో బస చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్

*పెద్దవూర జనవరి 24 ప్రభాతవార్త*



తెలంగాణ గిరిజన గురుకుల బాలుర పాఠశాల పెద్దవూరలో రాత్రి నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాసులు ఆకస్మాత్తుగా తనిఖీ చేసి రాత్రి విద్యార్థులతోనే రాత్రి బస చేశారు. టెన్త్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులతో బోర్డ్ ఎగ్జాం గురించి మాట్లాడడం జరిగింది, పెరిగిన డైట్ చార్జీల గురించి మెనూ గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. పరీక్షలు ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలో దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిటిడిఓ రాజ్ కుమార్ గారు మరియు నల్లగొండ జిల్లా గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ ఇస్లావత్ బలరాం నాయక్ గారు, తహసిల్దార్ ఎంపీడీవో,,స్థానిక ప్రిన్సిపాల్ మంగ్త భూక్యా, ఉపాధ్యాయులు ఉన్నారు

## నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ

**అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**




**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 24** నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని ఎనిమిదవ వార్డులో ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన వార్డు సభలో కౌన్సిలర్ తిరుమల కొండ అన్నపూర్ణ పాల్గొన్నారు ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు, అర్హులందరూ రేషన్ కార్డుకు మరియు ఇందిరమ్మ నివాస గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని, జాబితాలో పేరు లేని వారెవరు అధైర్య పడద్దని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మరియు నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ జయరాజ్, ఉమా శంకర్ ,మరియు మున్సిపల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

*కొండమల్లేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :*



ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం పోలేపల్లి గ్రామం వద్దగల వాగు నుండి కొండమల్లేపల్లి పట్టణానికి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకలోడుతో వస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు అయిన రామావత్ హనుమంతు, ఈటెల్లి ఆనంద్ కుమార్ లను పట్టుకొని రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి:

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు లబ్ధి పొందేందుకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 4, 8, 12వ వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో ఇప్పటికే జాబితాలో పేర్లు రాని వారందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. లబ్ధిదారులు ప్రస్తుతం నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎడవల్లి నరేందర్ రెడ్డి, చింతల చంద్రరెడ్డి, పొదిల కృష్ణ, నిర్మటి వెంకటరెడ్డి, పాండు నాయక్, కాతోజు ఎల్లయ్య చారి, బూడిద గోవిందు , చల్ల మట్టారెడ్డి, మజారుద్దీన్ ,అన్వర్, రషీద్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర తేజ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ సీఎల్పీ నేత జానా

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 24:** అనుముల మండలం పగవానీకుంట తండా గ్రామానికి చెందిన బేగంపేట డిసిపి మెగావత్ వెంకటేశ్వర్లు కుమారుడు మెగావాదు చంద్ర తేజ చిత్రపటానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## ప్రమాదానికి గురైన కాంగ్రెస్ నాయకుల కార్లు

**మంత్రి కాన్వాయ్ లో కాంగ్రెస్ నాయకుల కార్లకు ప్రమాదం**



**గరిడేపల్లి జనవరి 24 ప్రభాతవార్త** మండల కేంద్రమైన గరిడేపల్లి లో శుక్రవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాన్వాయ్ లో ప్రమాదం చోటుచేసుకుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ నుంచి జాన్ పహాడ్ ఉర్సు కార్యక్రమానికి వెళుతుండగా మండల కేంద్రమైన గరిడేపల్లి లో స్థానిక నాయకులు కార్యకర్తలు కనబడడంతో మంత్రి కారు ఆపారు. మంత్రికి సంబంధించిన కాన్వాయ్ కూడా ఆగింది. కానీ కాన్వాయ్ వెనక వస్తున్న పలువురు కాంగ్రెస్ నాయకుల కార్లు సడన్ బ్రేక్ వేయడంతో ఒకదానికొకటి మొత్తం ఆరు కార్లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. మేళ్లచెరువు, గరిడేపల్లి, హుజూర్నగర్, మఠంపల్లి, తదితర మండలాల నాయకులకు చెందిన కార్లు ఒకదానికి ఒకటి బలంగా ఢీకొనడంతో కార్ల ముందు వెనక భాగాలు దెబ్బతిన్నాయి. మంత్రి కాన్వాయ్ లోని అధికార వాహనాలకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ సంఘటనతో కొద్దిసేపు మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. వెంటనే మంత్రి కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోవడంతో పోలీసులు చొరవ తీసుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. కాంగ్రెస్ నాయకులు దెబ్బతిన్న కార్లను అక్కడినుంచి తీసుకొని వెళ్ళిపోయారు

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

*గరిడేపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లి లోని పొనుగోడు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. సూర్యాపేట వైపు నుంచి గరిడేపల్లి కి మోటార్ సైకిల్ పై వస్తున్న దంపతులను హుజూర్నగర్ నుంచి గరిడేపల్లి వైపుకి వస్తున్న మరో మోటార్ సైకిల్ పొనుగోడు క్రాస్ రోడ్డు వద్ద ఢీకొనడంతో రెండు బైకుల మీద ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన బాలే మియా అతని భార్యతో జాన్ పహాడ్ ఉర్సు కు వెళ్తుండగా గరిడేపల్లిలోని పొనుగోడు క్రాస్ రోడ్డు వద్ద అదే సమయంలో గోపాలపురం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మోటార్ సైకిల్ పై వస్తూ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బాలమియా దంపతులతో పాటు గోపాలపురం గ్రామానికి చెందిన పవన్, విజయ్, రాకేష్ లకు గాయాలయ్యాయి. వీరిలో బాలయ్య భార్య తీవ్ర గాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*పెద్దవూర జనవరి 24 ప్రభాతవార్త*



గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పొట్టి చలమ దగ్గర శుక్రవారం చోటుచేసుకుంది. పోలీస్ అని తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని మగ మనిషి గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతిరోజు సమ్మక్క సారక్క దగ్గర నుండి బెట్టేల తండ వరకు బట్టలు ఇచ్చినా కూడా వాటిని చించివేస్తూ బట్టలు లేకుండా మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉన్న వ్యక్తి శుక్రవారం రోజున ఉదయం సమయంలో పొట్టి చలమ దగ్గర అడవి ప్రాంతంలో హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ హైవే రోడ్డు పక్కన కొంత దూరంలో ఆహారం లేక చలి తీవ్రత వలన తట్టుకోలేక చనిపోయి పడి ఉన్నాడు. అతని శవాన్ని నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని మార్చురి రూమ్ కి తరలించడం జరిగింది. ఎవరైనా ఇతని శవాన్ని గుర్తుపట్టినట్లయితే అట్టి విషయాన్ని ఎస్సై పెద్దవూర 8712670198, స్టేషన్ రైటర్ కిషన్ నాయక్, 9700125494, సీఐ నాగార్జునసాగర్ 8712670153 లకు తెలియజేయగలరు.

# నిరసనలు ఆందోళనల మధ్య ముగిసిన గ్రామసభలు

**కోదాడ జనవరి 24 ప్రభాతవార్త:** ఈనెల 21 నుండి మున్సిపల్ పరిధిలో ని వార్డులలో మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు నిరసనలు ఆందోళనలు వాగ్వివాదాల మధ్య శుక్రవారం సాయంత్రం తో ముగిశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలినాళ్లలో ప్రజా పాలన పేరుతో అన్ని పట్టణాలు గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ఎన్నికల మ్యానిఫెస్టోలో తాము ఇచ్చిన ఆరు హామీల కు సంబంధించి అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు సబ్సిడీపై గ్యాస్ మహాలక్ష్మి పథకం ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాల కు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు గత పది నెలలుగా సదరు దరఖాస్తులను సంబంధిత విభాగాలు పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఈనెల 21 నుండి గ్రామ సభలను ఏర్పాటు చేసి మండల పరిషత్ ,ఎమ్మార్వో ,ఇరిగేషన్, సివిల్ సప్లై తదితర విభాగాల అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభల నిర్వహణ ప్రారంభించబడింది ఈ గ్రామ సభలు ఆద్యంతం నిరసనలు, ఆందోళనలతోనే కొనసాగాయి. మొదటి రోజే మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు



సంక్షేమ పథకాల అర్హుల జాబితాలలో అర్హులమైన తమ పేర్లు లేవంటూ ఆందోళన వ్యక్తం చేశారు అనర్హులకు సంక్షేమ పథకాలు మంజూరయ్యాయి అంటూ, అలా ఎలా నిర్ణయిస్తారంటూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు అదే క్రమంలో శుక్రవారం వరకు జరిగిన అన్ని గ్రామాల సభలలో ఇంచుమించుగా లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు కొన్ని గ్రామసభలలో అధికారులు గ్రామస్తులకు సమాధానాలు చెప్పలేక తలలు పట్టుకున్న పరిస్థితి ఏర్పడింది. ఆందోళనలకు, నిరసనలకు పరాకాష్టగా శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆగ్రహానికి గురైన ప్రజలు టెంట్ ను తీసివేసి అధికారులపైకి దూసుకు వెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. అప్రమత్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు ప్రారంభం నుండి ప్రతి గ్రామ సభ పోలీస్ పహారాలోనే కొనసాగింది. ఈ గ్రామసభల నిర్వహణతో పట్టణాల్లోని గ్రామాలలోని అధికార పార్టీ నాయకులు సైతం తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు సంబంధించి తమ తమ గ్రామాలకు ఎన్నో కొన్ని కేటాయించి నట్లయితే తామే నిజమైన అర్హులను ఎంపిక చేసి ఎలాంటి గొడవలు లేకుండా లబ్ధిదారులకు అందజేసే వారమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు మాత్రం ఇప్పటి జాబితాలలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చంటూ ప్రజల నుండి ఈ గ్రామసభలలో దరఖాస్తులను స్వీకరించారు. గతంలో దరఖాస్తు చేసిన వాటికే దిక్కులేదు కానీ తిరిగి ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే తమకు ఒరిగేది ఏమీ ఉండదని గ్రామాలలో ప్రజలు పెదవి విరుస్తున్నారు గత పది సంవత్సరాలుగా ఎలాంటి రేషన్ కార్డులు, ఇళ్ళ టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో ప్రస్తుతం తాము ఇబ్బందులకు గురి అవుతున్నామంటూ అధికార పార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఈ గ్రామ సభల గందరగోళాలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతుందో ఏం నిర్ణయాలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# గ్రామ సభలో అధికార దర్పం ప్రజలకు అవమానం

### కనీస ఏర్పాట్లు కరువు

### మూడు గంటల పాటు నిలబడి ఉన్న జనం

**మునగాల, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రజల బలహీనతలు కొందరి అధికారులకు బలంగా మారి తమ దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. గ్రామ సభలో కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో సుమారు మూడు గంటల పాటు జనం నిలిచి ఉన్న సంఘటన మండల కేంద్రమైన మునగాలలో శుక్రవారం చోటు చేసుకుంది. ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు తమకు అందుతాయి అన్న ఆశతో గ్రామసభలకు వచ్చిన ప్రజలను కొంత మంది అధికారుల తీరు జనాన్ని అవమానపరిచే విధంగా ఉందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాలపై గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు తమ తీరు ఇంతే అన్న చందంగా వ్యవహరించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారికి ఇది ఇంతే ఉంటే ఉండండి లేకపోతే పొండి అంటూ హుకుం జారి చేసే స్థాయికి అధికారులు చేరారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మునగాలలో జరిగిన గ్రామసభలో వచ్చిన అధికారులకు కుర్చీలు టేబుళ్లు ఏర్పాటు చేశారు. కానీ వచ్చిన ప్రజలకు కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా వేయలేదు. దీంతో పలువురు వృద్ధులు వికలాంగులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన సామాజిక కార్యకర్త గంధం సైదులు అధికారులను నిలదీయడంతో అడిగిన దానికి సమాధానం చెప్పకుండా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని కూర్చో అంటూ గద్దాయించినట్లుగా సదరు అధికారి



ప్రవర్తించడంతో అక్కడ ఉన్న ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలలో అధికారుల నిర్లక్ష్య వైఖరి తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందకుండా పోయే పరిస్థితి నెలకొందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామసభల ద్వారా ప్రజలకు పూర్తి వివరాలు అందజేయాల్సిన బాధ్యత ఉన్న అధికారులే రాజకీయ పార్టీకి చెందిన నాయకుల్లా ప్రవర్తించడం అక్కడ ఉన్న వారిని విస్మయానికి గురిచేసింది. దీంతో అర్హులైన మా దరఖాస్తులు ఏ మేరకు ఆమోదానికి గురవుతాయోనని ఆందోళన చెందుతున్నారు. సభను బాధ్యతగా ముందుండి నిర్వహించాల్సిన మండల అభివృద్ధి అధికారి కేవలం సాదాసీదాగా లబ్ధిదారుల పేర్లు చదివి సమావేశాన్ని ముగించి చేతులు దులుపుకోవడం ఏమిటని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండల కేంద్రంలోని అర్హుల జాబితా ను రాజకీయాలకతీతంగా చూడాలని లబ్ధిదారులు ప్రజలు కోరుతున్నారు.

# పేదల ప్రభుత్వంలో పేదలకేది న్యాయం

### ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మహిళ అభిమాని

### నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారంటూ ఆవేదన

**అనంతగిరి జనవరి 24 ప్రభాత వార్త:** పేదల ప్రభుత్వంలో పేదలకి న్యాయం ఎక్కడ జరిగిందంటూ మహిళ కాంగ్రెస్ అభిమాని కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని మండల పరిధిలోని యసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాకు చెందిన గుగులోతు సైది మీడియా ముందు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా వెలువరించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేకపోవడంతో ప్రభుత్వంపై స్థానిక కాంగ్రెస్ నాయకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదరికంలో నివసించేందుకు ఇల్లు లేక రేకుల షెడ్డులో రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక కాంగ్రెస్ నాయకులు కనికరించకపోవడం చాలా దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీపై వీరాభిమానిగా మా కుటుంబం గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎలాంటి సంక్షేమానికి నోచుకోకుండా అనేక అవమానాలకు గురయ్యామనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకి న్యాయం జరుగుతుందని గంపెడాశలతో ఎదురుచూసిన నిరాశే ఎదురైందని ఆమె వాపోయారు. ప్రజాపాలన దరఖాస్తులు తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకొని ఆన్లైన్లో



వచ్చినప్పటికీ కొందరు కావాలని తనకు ఇల్లు మంజూరు కాకుండా చేశారన్నారు.పేదరికంలో రేకుల షెడ్డులో జీవనం గడుపుతున్న నాకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.




# పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి మద్దతు

**నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త** మాదిగల హక్కుల కొరకు మందకృష్ణ మాదిగన్న చేస్తున్న పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. దశాబ్దాల తరబడి మాదిగల అణచి వేతకు, అన్యాయానికి గురవు తున్నారని గుర్తించిన సంఘం బీసీ హక్కుల సాధన సమితిఅని, మాదిగలకు రిజర్వేషన్లు కల్పించాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అట్టి తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలని, ఇది మాదిగ జాతి హక్కు అని, అట్టి హక్కులు హరించి వేసే హక్కు ఎవరికీ లేదని, మాదిగ జాతి హక్కులను కూడా భవిష్యత్తు కూడా హరించి వేసేందుకు కొన్నిశక్తులు ప్రయత్నిస్తూన్నా యని, ఇది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలతో పాటు అగ్ర వర్ణాలు కూడా తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఏర్పడిందని, అగ్రవర్ణాలలోని రెడ్డి వర్గీయులు కూడా మాదిగ జాతికి మద్దతు ఇవ్వడాన్ని హర్షిస్తున్నామని, ఎవరో ఒక కులం వారు వ్యతిరేకించడంతో ప్రభుత్వం వెనక అడుగు వేయరాదని ఆయన హితవుపలికారుఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో సిపిఐ పార్టీతో పాటు బీసీ హక్కుల సాధన సమితి కూడా వారి వెంట ఉన్నదని ఆయన గుర్తు చేస్తూ భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ వెంట బీసీ హక్కుల సాధన సమితి ప్రయాణం చేస్తుందని ఆయన తెలిపారు బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు ఖమ్మంపాటి రాము ఉన్నారు.

# చైర్మన్ ను సన్మానించిన నాయకులు



**నడిగూడెం, జనవరి 24, ప్రభాతవార్త** కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్ ను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నడిగూడెంలో ఘనంగా సన్మానించారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసినందుకు గుర్తింపు లభించింది అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవిని ఇచ్చినందుకు మార్కెట్ కమిటీ అభివృద్ధికి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, కాసాని వెంకన్న, లాల్ బేగ్, ముదిరెడ్డి నలిని రెడ్డి, గుర్రం నీలిమ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**మునగాల జనవరి 24 ప్రభాతవార్త** అర్హత కలిగిన పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ములుకులపల్లి రాములు అన్నారు. ప్రజాపాలన సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో నాలుగో రోజు గ్రామసభలో అర్హత కలిగిన వారికి పథకాలు అందాలని తాసిల్దార్ ఆంజనేయులు కు వినతి పత్రం అందజేయటం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన సభలో కేవలం దరఖాస్తులు మాత్రమే చదివి లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం సరైనది కాదని వారు విమర్శించారు. కేవలం ప్రచార ఆర్భాటమే ప్రజాపాలన తప్ప ఒరిగిందేమీ లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు మాజీ సర్పంచ్ రావుల పేట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# నిరసనల మధ్య ముగిసిన ప్రజా పాలన గ్రామసభలు

*బీబీనగర్ జనవరి 24, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు శుక్రవారం నిరసనల మధ్య ముగిసాయి. మండల వ్యాప్తంగా 34 గ్రామపంచాయతీల పరిధిలో నాలుగు రోజులుగా గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించగా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తింప చేయలేదని గ్రామసభల్లో అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సైతం లబ్ధిదారుల జాబితాపై అధికారుల తీరుపై మండిపడ్డ ఘటనలు చోటు చేసుకోవడం శోచనీయం. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను తమ ఖాతాలో వేసుకునేందుకు విపక్ష పార్టీలు ఇదే అదనుగా భావించి అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నాలుగవ రోజు జైనపల్లి, మక్త అనంతారం తదితర గ్రామాల్లో శుక్రవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. జైనపల్లి



గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక కోసం తయారుచేసిన జాబితా చదవగానే ఒక్కసారిగా అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అర్హులైన లబ్ధిదారులను విస్మరించారని అధికారులను ప్రశ్నించారు. అధికారులు మాత్రం ప్రభుత్వ పథకాలు నిరంతరం కొనసాగుతాయని, దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఎట్టకేలకు మండలంలో పోలీసుల సహకారంతో ప్రజాపాలన గ్రామసభలను పూర్తి చేశారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తాం

*ఆత్మకూరు(ఎం) జనవరి 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలను ఆత్మకూరు,,పారుపల్లి, తుక్కాపురం,టీ.రేపాక,సారగండ్ల గూడెం గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు. ఆత్మకూరు(ఎం) గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే వరకు కృషి చేస్తానని ఆత్మకూరు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లను అధిక సంఖ్యలో కేటాయిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తామని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో పేర్లు లేని లబ్ధిదారులు మళ్లీ అప్లికేషన్ చేసుకోవాలని తెలిపారు.స్వల్ప నిరసనల మధ్య గ్రామ సభ జరిగింది పలువురు గ్రామస్తులు అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయని అధికారులను నిలదీశారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ నాగిరెడ్డి,మండల తహసీల్దార్ వి.రవి కుమార్, ఎండిఓ జె. రాములు నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్



రాజారాం, మాజీ సర్పంచ్లు జన్నాయి కోడె నగేష్ బీసు చందర్ గౌడ్,యాస లక్ష్మారెడ్డి,యాస కవిత ఇంద్రారెడ్డి పెద్ద ఎత్తున్న గ్రామ ప్రజలు అఖిలపక్షం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

*రామన్నపేట జనవరి 24 ప్రభాతవార్త*

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఇందిరా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గర్దాసు శ్రీనివాస్ అన్నారు. ఆయన తండ్రి గర్దాసు యాదగిరి జ్ఞాపకార్థం శుక్రవారం మండలంలోని ఇంద్ర పాలనగరం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి యువతకు ఉచితంగా క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక



ఉల్లాసం ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం మల్లయ్య, గర్దాస్ విక్రమ్, మల్లం రమేష్, మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఆడపిల్లలు భారం కాదు భవితకు సోపానమే

*భువనగిరి ,జనవరి 24 ప్రభాతవార్త :*

ఆడపిల్లలు భారం కాదు భవితకు సోపానం అని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం, అలాగే బేటీ బచావో బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు.డీసీపీ తో కలిసి అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ జ్యోతి ప్రజ్వలన గావించి, మిషన్ శక్తి సామర్థ్య (మహిళా సాధికారత కేంద్రం) పోస్టర్లను ఆవిష్కరించి, జాతీయ బాలికా దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రథమంగా జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని అన్నారు.అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలు (లేదా) బాలికలకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ఈ సఖి కేంద్రాలు కృషి



చేస్తున్నాయని, ఏదైనా సమస్య ఉంటే 1098 సహాయక నంబర్ లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు బాలలను, బాలికలను సమనత్వంతో చూడాలని, ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్పించవద్దని, వారికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించి, గొప్ప స్థానంలో నిలబెట్టాలని కోరారు. అనంతరం డీసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. ఆడపిల్లలు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహిస్తున్నారని అన్నారు ఆడపిల్లలు పట్టుదలతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, ఎవరిపై కూడా ఆధార పడకుండా ఆర్థిక స్వతంత్రత కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన, ఆటల పోటీలు, తదితరాల్లో పాల్గొని, గెలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు.అంతకుముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాడిన పాటలు, పద్యాలు, ఇచ్చిన సందేశాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె నరసింహారావు మాట్లాడుతూ ఆడపిల్లలని పుట్టనిద్దాం బతకనిద్దాం. ఎదగనిద్దాం. చదువునిద్దాం అనే నినాదంతో పనిచేయాలని సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈవో శోభారాణి, డీపీఓ సునంద. జిల్లా ఆశా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీణ. సత్యవతి. సీడీపీఓలు , ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



# నిల్వ ఉంటున్న డ్రైనేజీ నీటిని తరలించాలి

*బీబీనగర్ జనవరి 24, ప్రభాతవార్త:*



మండలంలోని జమిలాపేట పరిధిలోని బంధం వద్ద నిల్వ ఉంటున్న డ్రైనేజీ నీరును తరలించాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ అన్నారు. జమీలా పేట పరిధిలోని బంధం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయరావుపేట గ్రామం నుండి వచ్చే డ్రైనేజ్ నీరు నిల్వ ఉండడంతో గ్రామస్తులు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీ నీటిని తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రేసు రామచంద్రారెడ్డి, ఎర్రనోళ్ళ లక్ష్మయ్య, పెద్ద గొల్ల బాలయ్య, మడిపడిగే బాలరాజు, ఎర్రనోళ్ళ ఈశ్వర్, ముసిరి గాని శ్రీకాంత్, మిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధాన భవనం నిర్మాణానికి పూజలు

*బీబీనగర్ జనవరి 24, ప్రభాతవార్త:*



మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల సన్నిధాన భవనం ఏర్పాటుకు శుక్రవారం శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు ఆల్వ మోహన్ రెడ్డి, ఆల్వ రామకృష్ణారెడ్డి, ఆల్వ వీరారెడ్డి, జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

# గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

*అడ్డగూడూరు, జనవరి 24 ప్రభాతవార్త:*

గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి ఫిబ్రవరి 1తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని అడ్డగూడూరు ప్రిన్సిపాల్ వీజీన శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నాలుగో తరగతి చద ువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ అర్హత పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందన్నారు.



# పల్లెలను కమ్మేసిన పొగ మంచు

**ఉదయం 9 గంటల వరకు కనిపించని రహదారులు..**
**తీవ్రంగా పడిపోయిన ఉష్ణోగ్ర..**
**చలికి వణుకుతున్న చిన్నారులు,వృద్ధులు..**
**జాగ్రత్తలు పాటించాలని వైద్యనిపుణుల సూచన**



**మునుగోడు జనవరి 24 ప్రభాతవార్త** పల్లెల్లో సంక్రాంతి తరువాత తీవ్రంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు..నల్లగొండ జిల్లా మునుగోడు మండలాన్ని రాత్రి మొదలు కొని ఉదయం 9 గంటల వరకు పొగమంచు దుప్పటిలా కమ్ము కుంది. పల్లెలే కాదు.. ప్రతి ప్రాంతం ఊటీని తలపించేలా పొగమంచు కమ్మేసింది. శుక్రవారం ఉదయం దట్టంగా పొగమంచు కురుస్తుండటంతో రహదారి పై హెడ్ లైట్ల వెలుతురులో నెమ్మదిగా వాహనాలు ముందుకు సాగుతున్నారు. చలి తీవ్రత పెరగడం తో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయింది.పల్లెల్లో ప్రజలు బయటకు రావాన్న ఇంట్లోనే ఉంటున్నా వృద్ధులు,చిన్నారులు చలికి వణికిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. రోజురోజుకి ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవడంతో ఉదయం పనులకు వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. రహదారుల్లో నడవాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎదుటి వాహనాలు కూడా మంచులో కనిపించకపోవడంతో రహదారుల్లో ప్రయాణికులు,వాకింగ్, జాగింగ్ చేసే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి మంచుతో రహదారులపై వాహన ాదారులు అపార జాగ్రతగా ఉంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**పాటించవలసిన జాగ్రత్తలు**

చలి మంచులో ప్రతి ఒక్కరూ సరైన జాగ్రతలు పాటించాలని మండల వైద్యనిపుణులు డాక్టర్ నర్మద సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు,ఆస్తమా రోగులు చలి గాలుల్లో పొగమంచు సమయంలో బయట తిరగడం మంచి కాదంటున్నారు. ఏసీలు, ప్యాన్లు, కులర్ వాడకం తగ్గించడం మంచిన్నారు.శరీరంపై అశ్రద్ధ ఊహించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పొగ మంచులో బయట తిరగడంతో జలుబు జ్వరం వంటివి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఒకవేళ వ్యాధులు ఉన్నట్లయితే సమీపం లోని ఆరోగ్య కేంద్రాలకు సంప్రదించి పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఉదయం పూట వాకింగ్ , జాగింగ్ చేసేవాళ్ళు తలకు మంకీ టోపీలు, ముఖానికి మాస్క్ తప్పనిసరి ధరించాలని సూచించారు. ఈ సమయంలో గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు చలిలో ఎక్కువగా జరగడం మంచిది కాదన్నారు. మన చుట్టూ ఉన్న పరచాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు గోరువెచ్చటి నీటిని తీసుకోవాలన్నారు. పొగ మంచులో తిరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని సూచించారు.

# ప్రతి ఇంటికో డప్పు రావాలి

<u>చండూరు ప్రభాతవార్త"</u>

లక్ష డప్పులు, వేయి గొంతులు" సాంస్క ృతిక కళప్రదర్శన "ఫిబ్రవరి 7న హైదరబాద్ లో జరుగు సభ ను" విజయవంతం చేయుటకు లో ఏపూరి సోమన్న కళాబృందం (ఆట పాట )తో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వేల గొంతుల లక్ష డప్పు ల ప్రచార రథయాత్ర చండూరు మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా లీళిశీ మండల కమిటీ అద్వర్యంలో "చైతన్య సభ" ను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా లీళిశీ జిల్లా అద్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ అమలు కోసంలో వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహక మహా ప్రదర్శన ఈ నెల 31న నల్గొండలో జరుగుతుంది.ఈ సన్నాహక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పాల్గొంటారు , కనుక చండూరు మండలంలోని ప్రతి గ్రామము నుండి పెద్ద యెత్తున మాదిగ జాతి ప్రజలు పాల్గొని జయప్రదం చేయలని కోరారు.అంతేకాకుండా మాదిగల గుండె చప్పుడే ఫిబ్రవరి 07 హైదరాబాద్లో "వేల గొంతులు లక్ష డప్పుల" సంస్క ృతిక మహా ప్రదర్శన, ఎస్సి వర్గీకరణ అమలు కోసం ప్రతి వ్యక్తి డప్పుతో వచ్చి రాజధాని గడ్డ మీద రణభేరిని మోగించాలని పిలుపునిచ్చారు.ఎస్సి వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు భవిష్యత్తూ , ఇప్పటికే నష్టపోయాం..ఇంకా ఆలస్యం చెసుడు మానీ సుప్రీం తీర్పుకు అనుగుణంగా, అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేసారూ. కొంత మంది స్వార్థపరులైన మాలల ఒత్తిడికి తలొగ్గే రేవంత్ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉప కులాలకు అన్యాయం చేస్తుంది, కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు ఇకనైనా



ప్రభుత్వం స్పందించి ఫిబ్రవరి 7 లోపు ఎస్సి వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవం లేకపోతే చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లీళీశి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ కళానేతల ఉమ్మడి జిల్లా అద్యక్షులు కాటేపాక శంకర్లీర్ది జిల్లా అద్యక్షులు జీడిమట్ల రవీందర్ మాదిగ లీళిశీ మండల అద్యక్షులు అకారపు యేసు మాదిగ లీళీశి మండల అద్యక్షులు కూరపాటి శంకర్ మాదిగ లీళిశీపట్టణం అద్యక్షులు ఇరిగి చరణ్ మాదిగ లీనినీ నియోజక వర్గ ఇంచార్జి పందుల యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

**మునుగోడు నియోజకవర్గం లోని నీటి వనరులను పటిష్టం చేసే దిశగా కార్యచరణ**
**మొదటి విడతగా122 చెరువులు, 18 చెక్ డ్యాన్స్,**
**19 సబ్ సర్ఫేస్ డైక్స్ అభివృద్ధి**
**శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలను**
**సస్యశ్యామలం చేసేలా ప్రణాళికలు**




<u>*మునుగోడు జనవరి 24 ప్రభాత వార్త*</u>

మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.. తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి గారితో కలిసి మునుగోడు నియోజకవర్గం లోని నీటి వనరుల అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు... ఓ వైపు భారీ నీటిపారుదల ప్రాజెక్టులైన శివన్న గూడెం, కిష్టాంపల్లి రిజర్వాయర్లకు నీటిని తెచ్చే విషయంతో పాటు... శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకి నీటి తరలింపు పై చర్చించారు... మరోవైపు చిన్న నీటి వనరుల అభివృద్ధి పరుస్తూ ముందుకు వెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు... దీంట్లో భాగంగానే మునుగోడు నియోజకవర్గంలో మొదటి విడతగా 122 చెరువులను, 18 చెక్ డాం లను, 19 సబ్ సర్ఫేస్ డైక్ లను అభివృద్ధి చేయడానికి కార్యాచరణ మొదలుపెట్టారు... ఈ 122 చెరువులలో 100 ఎకరాల పైన విస్తీర్ణం ఉన్న 32 చెరువులు, 50 ఎకరాల నుండి 100 ఎకరాల మధ్య విస్తీర్ణం ఉన్న 46 చెరువులు, 50 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న 44 చెరువులను వచ్చే వానకాలం వరకు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు... వీటితోపాటు గొలుసుకట్టు చెరువుల ఫీడర్ ఛానల్ లలో పూడిక తీయడం, కంపచెట్లను తొలగించడం లాంటి పనులను కూడా సమాంతరంగా చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు... రాబోయే వానాకాలం సీజన్ వరకు ఈ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ గారికి ఫోన్ చేశారు... ఒకవైపు చిన్న నీటి వనరులను ఒడిసి పడుతూనే మరోవైపు భారీ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై తెలంగాణ రిటైర్డ్ శ్యాంప్రసాద్ రెడ్డి గారితో సుదీర్ఘంగా చర్చించారు....




# ప్రతిపక్ష పార్టీల మాయలో పడకండి

**అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం.**



**చండూరు ప్రభాతవార్త** ప్రతిపక్ష పార్టీ నాయకుల మోసపూరిత మాయలో పడకండి,అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వా లక్షయం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని బి .ఆర్. ఎస్ . ప్రభుత్వం. ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలు ,లలో ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది అన్నారు. అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల కలలను సాకారం కాబోతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని,సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. కొంత మంది బీఆర్ఎస్ , ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గ మొత్తంలో ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు ఇవ్వలేదు అదేవిధంగా రేషన్ కార్డు ఇవ్వలేదు, కనీసం రేషన్ కార్డులో కూడా పేర్ల నమోదు చేయలేదు, అమాయక ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభలలో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టకుండా అధికారులకు సహకరించాలని కోరారు . ఆయన వెంట కస్తాల మాజీ సర్పంచులు బొమ్మర బోయిన సైదులు ప్రేమలత, గుండ్రపల్లి మాజీ సర్పంచ్ బూతురాజు ఆంజనేయులు ఉన్నారు.

# పూలమ్మ ఫౌండేషన్ సేవలు గణనీయం

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



**మునుగోడు జనవరి 24 ప్రభాత వార్త** కొంపెల్లి గ్రామ అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సేవలు గణ నీయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదులను అలాగే వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళావేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దటమే తన లక్ష్యమన్నారు తన తల్లి పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న వెదిరే బ్రదర్స్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి, రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వట్టి కోటి శేఖర్, మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు గట్టుపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్, గోదాల శంకర్ రెడ్డి, బోయపర్తి ప్రసాద్, బోయపాటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# లక్ష డప్పుల వెయ్యి గొంతుకుల రథయాత్ర కళాకారులకు స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాచర్ల సైదులు

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 23

ఫిబ్రవరి 7న మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరప తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుకల సభను విజయవంతం చేయడానికి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకల రథయాత్ర ఈరోజు మధ్యాహ్నం నకిరేకల్ పట్టణానికి చేరుకుంది. లీలీశీ ,లీలీనీ, లీలీశి, కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి డప్పులతో ర్యాలీగా వచ్చి నకిరేకల్ మెయిన్ సెంటర్లో దండోరా కళానేతల బృందం ఆటపాటలతో అలరించారు.. ఈ కార్యక్రమంలో లీలీశీ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, లీలీశీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, లీలీశీ కళాకారుల రాష్ట్ర నాయకురాలు బందెల మల్లిక, లీలీశీ జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీశైలం, ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేశపాక శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల సుదర్శన్, లీలీశీ కళాకారుల నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొంగరి సైదులు, లీలీశీ జిల్లా



ఉపాధ్యక్షులు వంగూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గాదె రాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చిట్టిపాక అంజయ్య, లీలీశీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ, డాక్టర్.మాచర్ల జగ్జీవన్ రామ్, కందికంటి నాగబాబు, కాటేపల్లి శ్రీరాములు మాదిగలు మరియు ఎమ్మార్పీఎస్ కళాకారుల జిల్లా నాయకురాలు రాణి మాదిగ మరియు మహిళా కళాకారులు తదితరులు పాల్గొన్నారు...

# అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది

ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 24 ప్రజలు ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు శుక్రవారం నాడు ప్రజా పాలనలో భాగంగా నగరికల్ మండలం నెల్లి బండ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ సభ హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు ఎవరైనా ఉంటే వారి వద్ద నుండి కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని నిజమైన అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని గురికా వద్దని మీకోసమే ఈ ప్రభుత్వం ఉందని దేశంలోనే ఒక సంవత్సరం కాలంలోనే ఏ ప్రభుత్వం చేయని పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు, ఏవో మహమ్మద్ జాన్మియా ఏపీవో రమణయ్య బీటీఎం విక్రమ్ సందీప్ సీనియర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారి ఎమడపాక సింధు కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం

అందజేసిన గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 23



నకిరికల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన ఈమెడపాక వెంకన్న ఎల్లమ్మ చిన్న కుమార్తె చిన్నారి యముడుపాక సింధు అనారోగ్యంతో మరణించగా పాప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామం మాజీ ఎంపీటీసీ పుట్ట సరిత సత్యనారాయణ ఎస్సీ సెల్ నకిరేకల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు నాయకులు ఎస్కే సలీం జిల్లా బాబు కొత్తపల్లి ఎల్లయ్య నాగయ్య కృష్ణ దో ర్నల వెంకన్న గంట రమేష్ ఇమిడిపాక కిషోర్ ఇమడపాక పరశురాములు ఇమ్మటి నాగయ్య మంగనపల్లి శివ ఏడుకొండలు మాగి వెంకయ్య ఇమిడిపాక ఎల్లయ్య కొత్తపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమయిన బ్రహ్మోత్సవాల ప్రచార రథాలు

నార్కట్పల్లి, జనవరి 24 ప్రభాతవార్త

తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు తేది. 02.02.2025 నుండి 09.02.2025 వరకు నిర్వహించబడనున్నవి.ఉత్సవాలలో భాగంగా బ్రహ్మోత్సవ వివరములు సమస్త భక్తులకు తెలియపరిచే విధంగా స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం గట్టు క్రింద అమ్మవారి ఆలయం ఆవరణలో ప్రచార రథములను జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి గోడపత్రిక, వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అంగరంబవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ భాస్కర్ , దేవస్థాన



కార్యనిర్వాహణాధికారి నవీన్, దేవస్థాన అధికారులు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, నర్సి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణ, జెరిపోతుల భరత్, గడుసుశేఖర్ రెడ్డి, రేగట్ట నర్సింహ్మారెడ్డి, రాధారపు భిక్షపతి, మల్ల శంకర్, పుల్లెంల అచ్చాలు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుళ్ళ సంపత్, చెర్వుగట్టు మరియు ఎల్లారెడ్డి గూడెం గ్రామస్థులు, దేవస్థాన సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మండలి చైర్మన్ గుత్తా పరామర్శ

చిట్యాల రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సోమనబోయిన నగేష్ కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నగేష్ మృతిపై విచారం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# సాలయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెరుకు సాలయ్య గౌడ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ శుక్రవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి సాలయ్య మృతదేహంపై పార్టీ జెండాను కప్పి, పూలమాల వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యు లను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరికుప్పల సాయమ్మ దశదినకర్మలో పాల్గొని పూలమాల వేసి వాళులర్పించిన దైద

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 24



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రం లోని పద్దెర బస్తీ కి చెందిన కాంగ్రెస్ నాయకుడు వరికుప్పల ముత్తయ్య..తల్లి వరికుప్పల సాయమ్మ దశదిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రాముర్తి, మల్లేష్, ముత్యాలు, కృష్ణ,ప్రభు, ప్రవీణ్,విజయ్,మహేష్,బుష్,సతీష్,సాగర్,చనగొని రాజశేఖర్, పందిరి సతీష్,మరియు నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంటేపాక యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

నార్కట్పల్లి, జనవరి 24 ప్రభాతవార్త

వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం రైతు భరోసా యాసంగి 2024–25 పథకానికి గాను కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు గల రైతులు తమ తమ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తీర్ణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని నార్కట్పల్లి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.01.01.2025 నాటికి భూభారతి (ధరణి) పోర్టల్లో ఉన్న పట్టాదారుల డేటాను రైతు భరోసా పథకం క్రింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఏ) నుండి పొందబడి డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులని తెలిపారు.అదే విధంగా రైతు బంధు పొందిన రైతులు మళ్ళీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.దరఖాస్తు చేయడానికి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, బ్యాంకు ఖాతా జీరాక్స్లను దరఖాస్తు ఫారాలకు జత చేసి సమర్పించాలని తెలిపారు.గతంలో పెట్టుబడి సహాయం వచ్చినరైతులు బ్యాంకు మరియు అకౌంట్ నంబర్ మార్పులు ఉంటే అటువంటి వారు అకౌంట్ నెంబర్ మార్పుకు దరఖాస్తు ఫారం నింపి సమర్పించాలని తెలిపారు.

# జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా క్లాక్ టవర్ వద్ద ర్యాలీని నిర్వహించి జెండా ఊపి ప్రారంభించిన : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్య ము

### జిల్లా కలెక్టరు ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 24*

శుక్రవారం నాడు జాతీయ బాలికా దినోత్స వం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం లోని క్లాక్ టవర్ వద్ద నుండి విద్యార్దినుల మరియు మహిళలు తో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఉపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పై ఏర్పాటుచేసిన పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఆడ పిల్లలను చదివించాలని, వారు చదువుకుంటే ఏదైనా సాధ్యమని అన్నారు. ప్రధానమంత్రి, ఉపాధ్యాయులు కావాలన్నా లక్ష్యాలను తేలికగా సాధించగలరని అన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. చదువు వలన కలిగే లాభాలను, ఎందుకోసం చదువుకోవాలి అనే విషయాల పట్ల కలెక్టరు విద్యార్థులను అడిగి వారిలో ఆసక్తి కలిగించారు. 2015 నుండి ప్రారంభమైన జాతీయ బాలికా దినోత్స వం పది సంవత్స రాలు పూర్తి చేసుకున్నందున



పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో మహిళలకు, విద్యార్థి నులకు వచ్చే మార్చి 8 వ తేదీ వరకు భ్రూణ హత్యలను నివారించడం, బాలికా విద్యను పోత్స హించడం, మహిళా సాధికారత దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారతను పోత్స హించడం దీని లక్ష్యాలని తెలిపారు. తల్లి దండ్రులు కూడా తమ పిలలను చదివించడంలో అశ్రద్ధ వహించకుండా వారికి ఏ రంగంలో ఇష్ట ముంటే వాటిలో ప్రోత్స హించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ... తల్లి దండ్రుల పెంపకంలో అమ్మాయిల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా అన్ని రంగాలలో సమానంగా పోత్స హించాలని అన్నారు. ఆడ పిల్లలకు ఆస్తి హక్కు చట్టాలు పటిష్టం గా ఉన్నాయని, తల్లి దండులు తమ ఆస్తిలో పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని అన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, చదువు ద్వారానే సాదధికారత సాధ్యమని అన్నారు. ఆడపిల్లలు అని రంగాలలో అవ కాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో నల్గొండ మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణవేణి, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ మోహన్ రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వెంకన్న, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి సరిత, సిడిపివోలు సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కొండమల్లేపల్లి జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి క్షేత్రస్థాయిలో విచారణ జరపి అర్హులైన వారందరి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి ఆమె హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజా పాలన గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను జనవరి 26 తేదీన ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రైతులకు, రైతు భరోసా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా ఒక ప్రణాళిక ప్రకారం గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని, కొన్ని గ్రామాలలో చిన్న చిన్న ఇబ్బందులు ఉన్న వాటిని వెంటనే అధికారులు పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలలో అవకాశం కలిపించి ఇందిరమ్మ ఇళ్లలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించే గ్రామ సభలో గ్రామసభ తీరు, దరఖాస్తు ప్రక్రియను ఆమె సమీక్షించారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహద పడతాయని ఆమె అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సి న అవసరం లేదని గ్రామ సభలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను, అనర్హులను గుర్తించడానికి, అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆమె తెలిపారు.అర్హత ఉండి



సంక్షేమ పథకాలు రాని దరఖాస్తుదారులు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయ నున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందని దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 510 లక్షలకు పెంచామని రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామని గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి జనవరి 26న మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి.ప్రజలు ఎవరు అధైర్యపడవద్ద అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి. కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు దేవరకొండ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం త్వరలో దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రి గా చేయబోతున్నాం అన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించి, 18 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేసి జీవో నెం.11/2025 ను రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయుటకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, నల్గొండ లీశి రఘువీర్ రెడ్డికి రైతన్నల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మోనిక, ఆర్డీఓ రమణా రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఈఓ డాకు నాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి



**పెద్ద అడిశర్లపల్లి,24 జనవరి, ప్రభాతవార్త:** అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అమలలో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, శుక్రవారం నాడు మండలంలో ని పీపె పల్లి, వద్దిపట్ల, మల్లాపురం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిస్టులో పేరు రాలేదని ప్రజలు ఆందోళన చెందుద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని వారు అన్నారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పథకాలకు అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఎంపిక క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులను ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు, అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు, ఎల్లాపురం గ్రామంలో పది లక్షల రూపాయలతో పెద్దగట్టు గ్రామంలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదగా శంకుస్థాపన చేశారు, రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి పనులను త్వరగతిన పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు,ఈ కార్యక్రమంలో దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక,ఆర్డిఓ రమణారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి, తేరా సత్యనారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడియా నాయక్, మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వర రావు, ఎంపీడీవో ఎల్ చంద్రమోళి, తాసిల్దార్ శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ అధికారి రావుల పాండు, పంచాయతీ కార్య దర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం శంకర్, శ్రీనివాస్ యాదవ్ బోల్లిగోర్లకొండల్, బోల్లిగోర్ల కోటేష్, ఆమటి శివ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

*చింతపల్లి,జనవరి24,ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వింజమూరు పల్లె దవాఖానాను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది వివరాలు ,ఓపి వివరాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకోసం అన్ని రకాల వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ప్రతి పల్లెఓ పల్లె దవాఖానాతో పాటు వైద్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా డివిజన్ కేంద్రాలలో ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాలలో ఎఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యటించి ప్రజలకు వైద్య సేవలను అందించాలని సూచించారు.పల్లె దవాఖానాలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ,లేని ఎడల శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఎంఎల్హెచ్పి అమీనా యస్మిన్ ఖాన్,ఆయుష్మాన్ ఆర్యోగమందిర్ వింజమూరు సిబ్బంది ఉన్నారు.

# ఇటుకబట్టీలో పనిచేస్తున్న వసల కార్మికులు

## బాల కార్మికులకు విముక్తి కల్పించిన సబ్ కలెక్టర్, డిఎస్పి

*మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామసమీపంలో ఉన్న ఇటుకబట్టీలలో పనిచేస్తున్న నలుగురు బాలకార్మికులను శుక్రవారం మిర్యాలగూడసబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్, డిఎస్పి రాజశేఖర్‌రాజులు విముక్తి కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు గూడూరులోని తిరుమలబ్రిక్స్ కంపెనీలోపనిచేస్తున్న ఒడిస్సాకు చెందిన 12మంది కార్మికుల పిల్లలు నలుగురు ఇటుకబట్టీలో పనిచేస్తున్నట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం ఫిర్యాదుచేశారు. ఈ మేరకు డిఎస్పి రాజశేఖర్‌రాజు, అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇటుకబట్టీలకు నాలా, ఎన్వోసి తదితర అనుమతులులేకపోవడం గుర్తించారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అక్కడ జరుగుతున్న విషయాలపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు.కొందరు కార్మికులు తెల్లవారుజామున 3 గంటలకు లేచి పనిచేస్తున్నామని, వారికి ఉదయం 11గంటలకు టిఫిన్, రాత్రి 11గంటలకు పెడతారని ఒక మహిళా కూలీ అధికారుల ముందు అవేదన వ్యక్తం చేసింది. భోజనం, బాత్రూంలు, కరెంట్ సౌకర్యాలు లేవని పిల్లలకు పాఠశాల సౌకర్యం కూడా లేదని కార్మికులు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్మికశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఇటుకబట్టీ నిర్వాహకుడు రమణపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. విముక్తి కలిగించిన కార్మికులను



నల్లగొండ శిశు సంరక్షణశాఖ కేంద్రానికి తరలించి, అక్కడ నుండి వారి సొంత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు. బట్టి యాజమానికి నోటీస్ ఇవ్వనున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. ఇటుక బట్టికి వ్యవసాయేతర, పర్యావరణ, గ్రామపంచాయతీ అనుమతి, మైనింగ్, నో అబ్జెక్షన్ సరిఫ్టికెట్(ఎన్‌ఓసి) లేదని అన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు నోటీసులు జారీ చేస్తామని, సంతృప్తికర సమాధానం రాకుంటేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, అసిస్టెంట్ లేబర్‌అఫీసర్ శేషారత్నం, రూరల్ ఎస్ఐ పి.లోకేష్, అపరేషన్ స్మైల్ ఎస్ఐ శ్రీనునాయక్, అర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్ధవంతంగా మెరుగైన సేవలు అందించాలి

## కలెక్టర్ హనుమంతరావు

*గుండాల జనవరి 24 ప్రభాతవార్త*

:హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం గుండాల మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వివరాలు అడిగారు, ప్రసావాల సంఖ్య పెంచాలన్నారు. ల్యాబ్ టెస్టుల కోసం టీ హబ్ కి పంపించడం జరుగుతుందని కలెక్టర్ కి తెలిపారు. యూ నాని డాక్టర్ తో మాట్లాడి, మందులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి డ్రోన్ పని తనాన్ని పరిశీలించారు. డ్రోన్ సహాయం తో టి. బి అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించి డ్రోన్ ద్వారా బీబీ నగర్ ఎయిమ్స్ పంపడం జరుగుతుందని తెలిపారు.



శాంపిల్స్ ను త్వరగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్యం, మందులు అందజేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,స్థానిక వైద్యాధికారి హైమావతి, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

*బీబీనగర్ జనవరి 24, ప్రభాతవార్త:*



యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని గుర్రాల దండి గ్రామంలో నిర్వహిస్తున్న గుర్రాల దండి జిపిఎల్ 2 క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ క్రీడలు శారీరిక ఎదుగుదలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ నాయకులు గోపి నాయక్ సతీష్ నాయక్ నాగరాజు వినోద్ లింగ నాయక్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ శివకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## కె .సత్యనారాయణ జిల్లా విద్యాశాఖ అధికారి

*భువనగిరి రూరల్ జనవరి 24 ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా విద్యార్థులకు, దాతలు , ఉపాధ్యాయులు సమకూర్చిన స్కూల్ బ్యాగ్, వైట్ డ్రెస్, టై, బెల్ట్, షూలను అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని , ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. సమాజంలోని "చెడును వినం, చెడును చూడం, చెడును మాట్లాడం" అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాధికారి పి. నాగవర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మేడి భాస్కర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శోభారాణి, రామకృష్ణారెడ్డి, భాను, మురళి, సామాజిక కార్యకర్తలు అంజయ్య , వినోద్, వెంకటేష్, బాలేశ్వర్, నాయకులు వడిచెర్ల కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు అనిత , వనిత, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బాటని బల్గూరి చంద్రబాబుకు డాక్టరేట్

*నాగారంప్రభాతవార్త జనవరి. 24.*



నాగారం మండలం పసునూరు ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న బాటని బల్గూరి చంద్రబాబుకు గురువారం హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీడాక్టరేటు పట్టాను అందజేశారుఆయన ఉస్మానియా యూనివర్సిటీలో ఇన్వెస్టిగేటింగ్ పోలెన్ కాంపోజిషన్ ఇన్ ఏపీఎస్ హోని శాంపిల్స్ ఫ్రొం నల్గొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఇండియా అనే అంశం మీద డాక్టరేట్ను అందజేశారు ఈయన నల్గొండ జిల్లా కనగల్ మండలం రామచంద్రాపురం వాసి ప్రాథమిక, హై స్కూల్ విద్యను చండూరులోని గీతా విద్యాలయంలో. డిగ్రీ నల్లగొండలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు చంద్రబాబుకు డాక్టరేట్ రావడంతో మిత్రులు గుర్రాల సోమయ్య గౌడ్ డాక్టర్ గుండ గాని రాజయ్య గౌడ్. గంగాపూర్ వీరారెడ్డి కుందమల్ల నాగరాజు అభినందించారు

# ప్రజా పాలన గ్రామసభల్లో గొడవలే గొడవలు

*వలిగొండ జనవరి 24 ప్రభాతవార్త:*

ప్రజాపాలన గ్రామసభల్లో నాలుగవ రోజు కూడా గొడవలే గొడవలు, ప్రజలు అధికారులను నిలదీసిన సంఘటనలు ప్రతి గ్రామ సభలో చోటుచేసుకుంది. శుక్రవారం మండలంలోని జాలుకాలువ, నెమలి కాలువ పైల్వాన్ పురం, పొద్దుటూరు, వెల్వర్తి, వేములకొండ, అరూరు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. అధికారులు ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల ఎంపిక కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా వివరాలను వెల్లడించారు. వెంటనే జాబితాలో పేరు లేని ప్రజలు ఒక్కసారిగా అధికారులతో గొడవకు దిగారు. ప్రతి గ్రామ సభలో అధికార పార్టీ నాయకులే ఏమిటి ఈ జాబితా అని అధికారులను నిలదీశారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా అధికారులను నిలదీశారు. గ్రామ సభల్లో అధికారులు మాట్లాడుతూ ప్రతి పథకం నిరంతరం కొనసాగుతుందని ఏ ఒక్క లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చని, నిరుపేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, ఉద్యోగులకు ధనికులకు రావటమేంటని ఆందోళనకు దిగడంతో పోలీసులు జోక్యం చేసుకొని, సభలను ఆధీనం చేసుకొని సద్దు మరిగిన తర్వాత అధికారులచే ప్రజలకు వివరణ ఇప్పించారు.

# ఈజీఎస్ పథకంలో 13.59 కోట్ల తో సీసీ రోడ్లు మంజూరు

*భువనగిరి ,జనవరి 24 ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లను పక్కా సీసీ రోడ్లు మార్చేందుకు ఉపాది హామీ పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లాలో 171 పనులు చేపట్టేందుకు సుమారు 13.59 కోట్ల నిధులు మంజూరయ్యాయి .ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 202425 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం కింద ఆలేరు నియోజకవర్గం లోని ఆలేరు మండలానికి 11 పనుల నిమిత్తం 85 లక్షలు ,ఆత్మకూర్ మండలంలో 10 పనులకు గాను 80 లక్షలు, బొమ్మలరామారం మండలంలో పది పనులకు గాను 60 లక్షలు, గుండాల మండలంలో 11 పనులకు గాను 71 లక్షలు, మోటకొండూరు మండలంలో 11 పనులకు గాను 80 లక్షలు ,రాజాపేట మండలంలో 14 పనులకు గాను 105 లక్షలు, తుర్కపల్లి మండలంలో 12 పనులకుగాను 70 లక్షలు, యాదగిరిగుట్ట మండలంలో 12 పనులకు గాను ఒక కోటి మూడు లక్షల చొప్పున నిధులను మంజూరు చేశారు .మంజూరైన నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటుంది. అలాగే భువనగిరి నియోజకవర్గం పరిధిలోని భువనగిరి మండలంలో ఎనిమిది పనుల గాను 90 లక్షలు ,బీబీనగర్ మండలంలో ఆరు పనులకు గాను 58 లక్షలు, పోచంపల్లి మండలంలో 8 మండల గాను 66 లక్షలు ,వలిగొండ మండలంలో 19 పనుల గాను ఒక కోటి 80 లక్షల రూపాయలను సిసి రోడ్ల నిర్మాణాలకు ఉపాధి హామీ పథకం కింద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంజూరు చేశారు. రామన్నపేట మండలంలో 11 పనులకు 55 లక్షల నిధులను ఉపాధి పథకం కింద సీసీ రోడ్లనిర్మాణాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంజూరు చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో 17 పనులను గాను ఒక కోటి 86 లక్షల నిధులను ఉపాధి పథకం కింద సీసీ రోడ్ల ను నిర్మించేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేశారు .అడ్డగుడూరు మండలంలో 7 పనులకు గాను 50 లక్షలు ,మోత్కూరు మండలంలో నాలుగు పనుల గాను 20 లక్షల నిధులను ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టేందుకు ఎమ్మెల్యే మందుల సామేలు నిధులను మంజూరు చేశారు. జిల్లా వ్యాప్తంగా మంజూరైన 13.50 కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలను సత్వరమే చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తూ జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# అర్హులకు అన్యాయం జరగదు, అందోళణ చెందవద్దు

## తహశీల్దార్ హరిబాబు

*మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ అత్మీయ భరోసా, రైతు భరోసాఅమలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అర్హులకు అన్యాయం జరగదని, అందోళన చెందాల్సిన అవసరం లేదనిమిర్యాలగూడ తహశీల్ధార్ హరిబాబు అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలోనిర్వహించిన గ్రామ సభలో అయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలన మాత్రం అధికారులు రూపొందించిన ముసాయిదా లబ్దిదారుల జాబితా ప్రజాభాగస్వామ్యంతో ప్రజల సమక్షంలో లబ్దిదారుల గుర్తింపు కొరకు మాత్రమేనని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు



అయా పథకాల అమలు అర్హులకువర్తించేలా కృషి చేస్తామన్నారు. గ్రామసభలో రేషన్‌కార్డులకు 67, ఇందిరమ్మ ఇండ్లకు 37, ఇందిరమ్మఅతీయ భరోసాకు 40, రైతుభరోసాకు 5 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జగదీష్‌చంద్రప్రసాద్, కోడిరెక్క శైలజా,రమేష్, మురళీమోహన్, కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉట్ల శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు జంగా మల్లేశ్వరమ్మ, బంధనకంటి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

*మాడుగులపల్లి, జనవరి 24 ప్రభాతవార్త*

.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించనున్న, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారి, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ లో భాగంగా, కేవలం అన్ని ఉన్నవారు, ఆర్థికంగా ఉన్నవారినే, అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నవారివే, అర్హుల జాబితాలో పేర్లు ఉన్నాయంటూ అధికారులతో వాగ్వదం చేస్తున్న మండల (బిఆర్ఎస్ ) పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో, ప్రజాపాలనలో దరఖాస్థులు చేశారని, ఆ తరువాత రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, సమగ్ర, కులగనన పేరుతో, దరఖాస్తులను తీసుకున్నారని, తిరిగి, ఇప్పుడు గ్రామాలలో సర్పంచుల పదివికాలం పూర్తయినా సమయంలో, గ్రామాలలో గ్రామసభల పేరిట, స్థానిక పంచాయతీ ఎన్నికలలో లబ్ది పొందాలని, గ్రామ సభల పేరిట, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం,



మభ్యపెడుతుందని అందుకు అధికారులై న, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా. చూడాలని అధికారులకు సూచించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, ఈ కార్యక్రమం అధికారులు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శివరాం, ఆశ, అంగన్వాడీ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ లో నష్టపోతున్న కుటుంబాలను ఆదుకోవాలి

*.మాడుగులపల్లి, జనవరి 24 ప్రభాతవార్త*

.జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా, అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై ఉన్న మాడుగులపల్లి గ్రామం లోని, రహదారి వెంట ఉన్న కుటుంబాలను ప్రభుత్వం, పది లక్షల రూపాయల నష్ట పరిహారం తో పాటు, ప్రభుత్వం పేదలకు అందించనున్న, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, లేని పక్షం లో తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, వారంతా పేద, మధ్యతరగతి కి చెందిన, దళిత కుటుంబాలని, కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే మా కుటుంబాలను



ప్రభుత్వం ఆదుకోవాలని, బాధితుల, దర్శనం వెంకయ్య, దర్శనం పాపయ్య, దర్శనం గురువయ్య, దర్శనం ముత్తయ్య, తదితరుల పక్షాన దర్శనం రాంబాబు ఆధ్వర్యంలో,శుక్రవారం నాడు మాడుగులపల్లి పంచాయతీ కార్యదర్శి ఖాసీం కు వినతిపత్రం అందచేశారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## గడ్డం వేణుగోపాల్ రెడ్డి.

*మాడుగులపల్లి, జనవరి 24 ప్రభాతవార్త.*

మండలంలోని, తోపుచర్ల గ్రామంలో అర్హుల జాబితా ఉన్నవారు, ఇంకా ఎవరైనా అర్హత కలిగి దరఖాస్తు చేసుకొని వారు ఉంటే, వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా అందించ నున్న 4 సంక్షేమ పథకాలను నిజమైన, అర్హత కలిగిన వారందరికీ అందించనుంద ని, ప్రతి పక్షాలు కావాలని ప్రభుత్వాన్ని బద్నామ్ చేసేందుకే, గ్రామ సభలలో గందరగోళం సృష్టిస్తున్నారని, ప్రజలు, (బిఆర్ఎస్) వాళ్ళ మాటలు నమ్మి నిజమైన లబ్ధిదారులు మోసపోవద్దని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ



ఇండ్లను, ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, మంగా యాదయ్య, అధికారులు,ఏ ఓ, శివరాం, అంగన్వాడీ, ఆశాకార్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు.




# సాంస్కృతిక కళా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తా

*మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షులు పరిమి రామావతారం అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని వినాయకనగర్ వరసిద్ధి వినాయక దేవాలయంలో శుక్రవారం కార్యవర్గాన్ని ఏగ్రీవంగాఎన్నుకున్నట్లు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ వి.జానకిరామశర్మ తెలిపారు. అధ్యక్షులుగా రామావతారం, ఉపాధ్యక్షులు హెచ్ లక్ష్మయ్య,దుర్గి శ్రీనివాస్‌శర్మ, పులి విజయ, ప్రధానకార్యదర్శిగా పులి కృష్ణమూర్తిశర్మ, సహాయ కార్యదర్శులుగా వేణ/గోపాలశర్మ, ప్రతాప్, అర్గనైజింగ్‌కార్యదర్శిగా పుల్లాభట్ల వెంకటలక్ష్మినారాయణశర్మ, ప్రచార కార్యదర్శిగా ఎం.ఉపేందర్, కోశాధికారిగా శ్రీనివాస్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుతెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## 42వ వార్డు కౌన్సిర్ సత్యవేణిశ్రీనివాస్

*మిర్యాలగూడ, జనవరి 24 ప్రభాతవార్త*



అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని 42వ వార్డు కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక 42వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో అమె మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ అత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలపై ప్రజలను నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, భూమిలేని వ్యవసాయ కూలీ కటుంబాలకు ఏడాదికి రూ.12వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత జరుగుతున్న గ్రామసభలలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేస్తున్న అర్జిదారుల దరఖాస్తులు పరిశీలించి ఫైనల్ జాబితా ప్రకటిస్తారన్నారు. ముసాయిదాజాబితాలో తమ పేర్లు రాలేదని ప్రజలు అందోళన చెందాల్సిన అవసరం లేదని, వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్దిదారుల నుండినిరంతరం దరఖాస్తు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అఫీసర్ మనిషా, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు అజారోద్దీన్, మాజీ కౌన్సిలర్ అనంత లక్ష్మి, సోమ శ్రీనివాస్, రేణుక, ప్రేమ్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

## ఎమ్ పి డి ఓ తిరుమల స్వామి

*మాడుగులపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు శుక్రవారం ముగిశాయి. ఈనెల 26 నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు కొరకు ఈనెల 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారంతో రూపొందించిన అర్హుల ముసాయిదా జాబితా ఆమోదం కొరకు ఈనెల 21 నుండి 24 వరకు మండలంలోని 28 గ్రామపంచాయతీలలో నిర్ణీత సమయంలో నిర్దేశిస్తూ ప్రాంతంలో సంబంధిత బృంద నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ సిబ్బంది ఆయా పథకాలకు లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం చివరి రోజు , ఇందుగుల, చిరుమర్తి, పోరెడ్డి గూడెం, భీమన పల్లి, తోపుచర్ల, పాములపాడు గ్రమాలలో, అధికారులు, ఎమ్ పి డి ఓ తిరుమల స్వామి, ఎమ్మార్వో సురేష్, ఎమ్ ఈ ఓ వెంకటమ్మ, ఎమ్ ఏ ఓ శివరాం, ఎంపీవో సంగీత, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన, గ్రామసభల్లో ఆయా సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఆయా పథకాలకు నూతనంగా దరఖాస్తులు సమర్పించారు. గ్రామ సభలను ఉద్దేశించి (ఎంపీడీవో) తిరుమల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆయా సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని దీనిపై ఎవరు ఎలాంటి అపోహలు లేకుండా ఆందోళన చెందకుండా గ్రామసభల అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు తమ దరఖాస్తులు సమర్పించుకోవచ్చున్నారు. ప్రజా పాలన గురప్ప గూడెం గ్రామసభలో సుమారు, రేషన్ కార్డుల కోసం 110, ఇందిరమ్మ ఇండ్ల కోసం105 నూతన దరఖాస్తులు వచ్చినట్లు ఎమ్ పి డి ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో, స్పెషల్ ఆఫీసర్, (ఎమ్ పి డి ఓ) తిరుమల స్వామి, పంచాయతీ కార్యదర్శి వనాకర్, అంగన్వాడీ టీచర్,,కాంగ్రెస్ నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్ ప్రింటర్లు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త*

నియోజకవర్గ కేంద్రమైన హుజూ ర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 7 కంప్యూటర్లు, మూడు 3 ప్రింటర్ల ను బహుక రించి నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిప ల్ సోమపంగు రామారావు శుక్ర వారం కళాశాల లో జరి గిన విలేకరుల సమావేశంలో తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా పేట జిల్లా లో హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభి వృద్ధి చేసేందు కు భారీ నీటి పారుదల, పౌరసర ఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషిని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అంతా మెచ్చు కొని కృతజ్ఞతలు తెలుపు తున్న ట్లు చెప్పారు. నల్గొండ ఎంపీగా ఉన్న సమయం లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కళాశాల అభి వృద్ధి కి రూ 5 లక్షలు కంప్యూటర్ సామాగ్రి కొరకు నిధులు ఇవ్వడం జరిగిం దని తెలిపారు. ఈ కంప్యూ టర్లు, ప్రింటర్ సామాగ్రి అటు కళాశాల అభివృద్ధికి, విద్యార్థు లకు ఆన్ లైన్ శిక్షణ తరగ తులకొరకు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. అంతేకా కుండా



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కళా శాల అభివృద్ధి కోసం మరో 4.5 కోట్లు మంజూరు చేశారని కొని యాడారు. ఈ అవకాశాలను సద్వి నియోగం చేసుకొని విద్యా ర్థులు కళాశాలలో మంచి గా చదివి ఉత్తమ ఫలితాలు సా ధించి కాలేజీ అభి వృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నగేష్, నాగార్జున, వెంకటే శ్వర్లు, లక్ష్మీనారాయణ, స్వాతి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొ న్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక

*నేరేడు చర్ల జనవరి 24 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీల పథకాల లబ్ధిదారులను రాజకీయాలకతీతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చులపల్లి ప్రకాష్ అన్నారు, ఆయన శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 7,9,14,15 వార్డులలో నిర్వహించిన గ్రామ సభలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు, జాబితా లో పేర్లు రాని అర్హులైన వారు మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు, గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు, మండలంలోని బక్కయ్య గూడెం, ముకుందాపురం, రోళ్లవారిగూడెం, వైకుంటపురం, ఎల్లారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా పథకాల జాబితాను చదివారు, ఆయా గ్రామసభలలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి, రణ పంగ నాగయ్య, చందమల్ల జయబాబు, బానోతు లలిత, వేమూరి నారాయణ నాగవేణి,



కుంకు సులోచన, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు నాయక్, కుంకు శ్రీనివాసరావు, తహసిల్దార్ సురగిసైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, హరి సింగ్, వ్యవసాయ అధికారి జావేద్, ఆర్ ఐ నరసయ్య, గ్రామ కార్యదర్శులు ఏ వెంకటరెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు, మచ్చ నరసయ్య, రమావత్ వర్య , పెరుమాళ్ళ సంజీవ్, మున్సిపల్ సిబ్బంది ఆర్ పి లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలకు దరఖాస్తుల పేరుతో కాలయాపన

*హుజూర్ నగర్ టౌన్, 24, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇస్తామంటూ దరఖా స్తు చేసుకోవాలని గారడీ మాట లు చెప్పి ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు అంబల్ల నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్ న గర్ పట్టణంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పట్టణ గ్రామసభ లన్నీ ప్రజలను సంక్షేమ పథకాల ఆశ చూపి మభ్య పెట్టేందుకే నని ఆయన విమర్శించారు. విద్యార్థులకు మహిళలకు, రైతు కార్మికులకు ఇచ్చిన హామీలేవి అమలు కాలేదన్నారు. విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్లు ఇవ్వక అల్లాడు తున్నారని, నిరుద్యోగ యువత కు 4 నిరుద్యోగ భృతి ఎటు వెళ్లిం దని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథ కం కింద మహిళలకు ఇస్తానన్న రూ 2500 ఎప్పుడిస్తారో చెప్పాల ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు రాబో తున్న తరుణం లో మాయ గార డితో



ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూ స్తున్న కాంగ్రెస్ మోసపూరిత విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, కొండ హరీష్, గుండా గోపి, నకిరేకంటి రాంబాబు, బత్తుల ఉపేందర్, పురాణం గోపి, హరీష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి గ్రామసభ రసాభాస సభ నుంచి ఆర్ధాంతరంగా వెళ్లిపోయిన ఎమ్మెల్యే

*తుంగతుర్తి.జనవరి 25.ప్రభాతవార్తా*

ప్రభుత్వం పలు పథకాల అమలుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభ తుంగతుర్తిలో రసాభాసగా మారింది .సాక్షాత్తు శాసనసభ్యుడు మందుల సామెల్ ప్రసంగాన్ని అడ్డుకున్న గ్రామస్తులు ఎమ్మెల్యే గోబ్యాక్ నినాదాలు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎమ్మెల్యే కాన్వాయ్ బయటికి వెళ్లడానికి మార్గం సుగమం చేశారు .ఒక దశలో కాన్వాయ్ ని చుట్టుముట్టిన గ్రామస్తులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. అంతకుముందు గ్రామసభ ప్రారంభం కావడంతో గ్రామ కార్యదర్శి పథకాలను వివరించారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడబోగా పలువురు గ్రామస్తులు పథకాలలో లబ్ధిదారుల పేర్లు చదివిన తర్వాత మాత్రమే ఎమ్మెల్యే మాట్లాడాలని పట్టుబట్టారు .దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. తీవ్ర ఘర్షణ గా మారింది. పలువురు రైతులు తమకు రైతు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు ఏవి పారదర్శకంగా అమలు కావడం లేదని మహిళలు గొంతు ఎత్తారు .తమకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు . దీంతో ఎమ్మెల్యే అర్ధాంతరంగా సమావేశం ముగించుకుని ఎమ్మెల్యే వెళ్లిపోయారు.



అనంతరం అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక పోలీసుల సహకారంతో గ్రామసభ ముగించారు. గ్రామసభలో తమ సమస్యలు అడగడానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడం ప్రజల నుండి తీవ్ర నిరసన ఎదురు కావడం తో అటు అధికారులు శాసనసభ్యుడు జీర్ణించుకోలేకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో తాసిల్దార్దయానంద్.ఎంపీడీవో శేష్ కుమార్ ఏవో బాలకృష్ణ.పంచాయతీ కార్యదర్శిశ్రీనివాస్. ఏ ఈ ఓ లు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుదొంగరి గోవర్ధన్.టౌన్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రైవర్ల దినోత్సవం

*నేరేడుచర్ల జనవరి 24 ప్రభాతవార్త*




నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కోదాడ డిపో ఆర్టీసీ డ్రైవర్లు దరిపల్లి సైదులు, ఎండి ఖాజామీయా, ఏ ప్రసాద్ రావు, జి ధర్మేందర్, రాంబాబు,లను ఘనంగా సన్మానించారు,. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా,ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్,క్లబ్ సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, గుండా సత్యనారాయణ, సుంకరి క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాస్, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, చిలక రాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గోపూజామహోత్సవం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి24, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో సాంప్రదాయబద్దంగా గోపుజాను నిర్వహించారు.శుక్రవారం స్వామివారికి ప్రాతఃకాల పూజ,అర్చనల అనంతరం గోపూజ మహోత్సవం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోమాత తులసీ మాత ,భూమాత మాతృమూర్తితో సమానమని గో పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య అన్నారు. ఈ పూజల్లో దాతలు నాగం శ్రీనివాసరావు రమణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత భక్తులకు శ్రీ వేణుగోపాలస్వామి వారి దర్శనం, తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, భక్తులు రాజేందర్ రెడ్డి, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, గువ్వల అయోధ్య, సురేందర్రావు, ప్రశాంత్, మాధవి, శ్రీదేవి, కల్పన, నవిత ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లోవోల్టేజీ సమస్యపరిష్కారానికి కృషి

*హుజూర్ నగర్ రూరల్, జనవరి24, ప్రభాతవార్త:*

గ్రామ పరిధిలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. బూరుగడ్డ గ్రామంలో విద్యుత్తు వినియోగం పెరుగుతుండడంతో లో వోల్టేజీ సమస్య తలెత్తుతోంది. ఇటీవల హుజూర్ నగర్ లో ఉత్తమ్ పర్యటించినప్పుడు గ్రామస్తులు విద్యుత్తు సమస్య ను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు . దీంతో సమస్యను పరిష్కరి ంచాలని ఉత్తమ్ అదికారులకు సూచించారు. ఉత్తమ్ ఆదేశాలతో గ్రామంలో ఏర్పాటుచేసిన 63 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను అరుణ్ కుమార్ దేశ్ముఖ్ శుక్రవారం ప్రారంబించారు.గృహ అవసరాలకు అంతరాయం ఏర్పడ కుండా నిర్విరామంగా నాణ్యమైన విద్యుత సరఫరా జరిగే అవకాశం కలిపించిన ఉత్తమ్ కు గ్రామస్తులు కృతజ్నతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరగని భిక్షం గౌడ్, గడ్డం నాగయ్య, యరగాని వెంకన్న, చిమట సైదులు ,తోట వీరబాబు, బత్తిని వీరబాబు, సోమగాని నాగేశ్వరరావు, పెండెం మట్టపల్లి , బత్తిని గోపయ్య, కట్టబోయిన గోవిందు,రెబ్బ శ్రీను, గూడెపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారులో కేవలం దరఖాస్తులేనా

ఆలేరు జనవరి 24 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ సర్కారులో కేవలం దరఖాస్తుల కేనా ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలి సంక్షేమ పథకాలు ఇచ్చేది ఉందా లేదా అని మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మొదటగా ప్రజాపాలన పేరుతో ఒక్కసారి దరఖాస్తులు తీసుకున్నారు మరలా రెండోసారి ఇంటింటి సర్వే పేరుతో ప్రజలతో సర్వే చేశారు ప్రస్తుతం పథకాల పేరుతో మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలంటూ అమాయ పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గ్రామ సభలో రెండు రోజులుగా అధికారులకు ఎక్కడికక్కడ నిలదీసి సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. పలు చోటా కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు తెగబడుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల



ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు గ్రామంలో అరువులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని రేషన్ కార్డులు రైతు భరోసా ఇంద్ర ఆత్మీయ భరోసా వంటి వాటిపై అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని డిమాండ్ చేశారు.లేనిచో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరవ వాడు అధ్యక్షుడు వస్పరి బాలయ్య, అక్కిరెడ్డి కృష్ణ, రాయపురం సుధాకర్, పాల్గొన్నారు

## తుర్కపల్లి, మాదాపూర్ గ్రామాల్లో గ్రామసభ లో రసభస

తుర్కపల్లి, జనవరి 24 (ప్రభాతవార్త)

తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, మాదాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసభసగా మారింది. అర్హులకు కాకుండా అనర్హులకు జాబితాలో పేర్లు రాశారని, అధికారులపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి పథకాన్ని వర్తింపజేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో, కుల సర్వేలో అనేకమార్లు దరఖాస్తు చేసుకున్న కానీ దరఖాస్తులకే పరిమితమైతుంది కానీ పథకాలు రావడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న తమ పేరు లిస్టులో లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేశారు కానీ తమ పేరు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దరఖాస్తు చేసుకోండి పరిశీలన చేసి ఇస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తిరిగి దరఖాస్తులు చేసుకున్నారు.



వాసాలమర్రి, గంధ మల్ల, ములకలపల్లి, రుస్తాపూర్, పల్లె పహాడ్, మోతీరామ్ తండా గ్రామాల్లో గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. నాలుగు రోజులపాటు జరిగిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 24 :



లక్ష డప్పులు, వేల గొంతులుతో ఫిబ్రవరి 7 వ తేదీన హైద్రాబాద్ కు తరలి వెళ్ళాలని ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ ఇంచార్జ్ బచలకూరి ప్రసాద్ అన్నారు..శుక్రవారం మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నిక చేశారు.. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా దాసరి అశోక్, ఉపాధ్యక్షుడుగా నరేష్, ప్రధాన కార్యదర్శి గా రాజేష్, అధికార ప్రతినిధి గా సుందర్ రావు, ప్రచార కార్యదర్శి గా హుస్సేన్, సహాయ కార్యదర్శి గా జార్జి, గౌరవ సలహా దారులుగా అబ్బురం లు ఎన్నికయ్యారు.. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాల చంద్రుడు, ఆరోన్, రామారావు, సోమేశ్వరరావు, మట్టయ్యా , మరియదాసు, దావీదు తదితరులు పాల్గొన్నారు..

## రాజపేట గ్రామపంచాయతీ వద్ద ఎస్సై అనిల్ కుమార్ కు సన్మానం...

రాజపేట జనవరి 24 (ప్రభాతవార్త)



రాజపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ను శుక్రవారం రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పలువురు శాలువాతో సత్కరించారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మీ, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, తాజా మాజీ సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, తాజా మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్త, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ వార్డు సభ్యులు కనకయ్య, బిల్ల కుదురు రాజు, సిద్ధులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట డిపో నందు డ్రైవర్స్ డే వేడుకలు, మరియు రోడ్డు భద్రతా మాసోత్స వాలు ముగింపు కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు యాదాద్రిభువనగిరి జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు హర్ష వర్ధన్ రెడ్డి , ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. యాదగిరిగుట్ట డిపో నందు గత 26 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవర్లు గా ఉన్నటువంటి సయ్యద్ రషీద్, ఎస్ బి.రెడ్డి, ఏ.రమేష్ లను శాలువా మరియు బొకే లతో సన్మానించారు. వారి సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతి డ్రైవర్ ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. వివిధ కాలాల్లో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్, జాకబ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా పోలీస్ ప్రహారా నడుమ గ్రామసభలు

### -బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలు పోలీస్ ప్రహారాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జరుగుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట అధ్యక్షులు కర్రె వెంకటయ్య పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత మూడు రోజుల నుంచి గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రజా పాలన పేరిట నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభలు ఎందు కోసమని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి ఒక్క ఉపాధి కూలీకి రూ.12వేలు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తయారు చేసి ఇచ్చిన జాబితా కాకుండా నిజమైనా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలం నుంచి ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను తీసుకున్న అధికారులు వాటిలో ఏవరు నిరుపేదలో సమాచారం ఉందని, ఆ దరఖాస్తుల ఆధారంగా అర్హులను నియమించాలన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు పల్లీలు, పుట్నాలు కట్టడానికి ఉపయోగించారన్నారు. అసలు గ్రామ సభలు ప్రజల కోసమా, పోలీసుల కోసమా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి రాజ్యాంగంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉందని, పోలీసుల నడుమ ప్రజలు స్వేచ్ఛగా అధికారులను అడగకుండా గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ సభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తుంటే కాంగ్రెస్ నాయకులు పారిపోతున్నారన్నారు. ఈ సమావేశంలో గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్, కొన్యాల నర్సింహారెడ్డి, వాసం రమేష్, కర్రె శేఖర్, శ్రీధర్, రాజు, కార్తీక్ తదితరులున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తాం

ఆలేరు జనవరి 24 (ప్రభాతవార్త)

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆలేరు ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం చివరి రోజు ప్రజా పాలన ముగింపు గ్రామసభలు కొలనుపాక, పటేల్ గూడెం, శారజీపేట,ఆలేరు మున్సిపాలిటీ లో 2,9,12 వార్డు లలో వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు చదివి వినిపిస్తుండగా కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం జాతీయ ఉపాధి హామీ పథకం 20232024 ఆర్థిక సంవత్సరం కాకుండా, భూమి లేని ప్రతి కూలి చేసే వాళ్ళను కు ఇందిరమ్మ ఆత్మీయ బోరసా హర్షులు గుర్తించాలి అని మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి అధికారులు ను నిలదీశారు ఎస్ ఐ రజినీకార్ సర్ది చెప్పడంతో గ్రామసభ యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేప డుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధా రంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100 శాతం అందుతాయని సందేహాలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ జిల్లా అధికారి గోపాల్, ఎం ఏ ఓ శ్రీనివాస్, పంచాయతి సెక్రటరీ రామకృష్ణ,మాజి ఎంపీపీ గందమాల అశోక్, కాంగ్రెస్ గ్రామ శాఖ విజేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, భీమగాని సంతోష్, మామిడాల నర్సింహులు, అరె మల్లేశం, కొండల్,మామిడాల భాను, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్

రాజపేట, జనవరి 24 (ప్రభాతవార్త)

ద్వారా 3472 దరఖాస్తులు వచ్చినట్టు మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు. ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు మండలంలోని 23 గ్రామపంచాయతీలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించినట్లు వివరించారు. రేషన్ కార్డుల కోసం 1381, రైతు భరోసా కోసం 178, ఆత్మీయ భరోసా కోసం 468, ఇందిరమ్మ ఇళ్ల కోసం 1445 దరఖాస్తులు వచ్చినట్లు మొత్తం నాలుగు విభాగాలకు 3472 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు.

# భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వీర వనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం

*తుంగతుర్తి జనవరి25.ప్రభాతవార్త*

అసమానతలు లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల ద్వారా నే సాధ్యమవుతుందని రానున్న రోజుల్లో కమ్యూనిస్టులది అధికారమని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్మారక జ్యోతి ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం వీర తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని ఆ పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరువలేనిదని అన్నారు. సిపిఐ(ఎం ) పార్టీనాలుగవ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జనవరి 25 నుండి 28 వరకు జరుగుతున్న సందర్భంగా మల్లు స్వరాజ్యం స్వగ్రామమైన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం స్మారక జ్యోతిని ఆయన ప్రారంభించారు . నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి వరకు ఆ పోరాట వారసత్వాన్ని ఈ ప్రాంత ప్రజలు కొనసాగిస్తున్నారని అన్నారు. నాటి పోరాటంలో ఈ ప్రాంతం నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటాల సందర్భంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొత్తగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట అమరుడుమల్లె పాక



మైసయ్య అమరత్వం పొందారని అన్నారు. ఎంతోమంది కమ్యూనిస్టు యోధులను తయారుచేసిన గడ్డ కరివిరాల కొత్తగూడెం అన్నారు. ఈ గ్రామంలో కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లె పాక మైసయ్య,భీమ్ రెడ్డి కుశలవ రెడ్డి. వర్ధిలి బుచ్చి రాములు, వర్ధిల్లి రాములు లాంటి అనేకమంది కమ్యూనిస్టు యోధులు జన్మించారని అన్నారు. దోపిడి, వివక్ష అంతం కావాలంటే కమ్యూనిస్టులే అధికారంలోకి రావాలన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం నిర్మాణం కావాలంటే కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఏ చెట్టును అడిగిన ఏ పుట్టను అడిగిన అమరవీరులు చేసిన త్యాగాలు, బలిదానాలు గుర్తుకు వస్తాయని అన్నారు. ఒక్కొక్క ఊరికి ఒక చరిత్ర ఉందన్నారు.

# గ్రామాలలో పోలీసుల సహాయంతో గ్రామ సభలు నడిపే దుస్థితి కాంగ్రెస్ పార్టీది

*తుంగతుర్తి.జనవరి 25. ప్రభాత వార్త*

గత నాలుగు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల వల్ల ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన ఆరోగ్యారెంటీలను అమలు చేయలేదని ప్రజలు నిలదీస్తున్న పరిస్థితుల నుండి ప్రజల ఆలోచనలు మళ్లించి మభ్యపెట్టి పబ్బం కప్పుకోవడానికి గ్రామసభలు జరిపిందని అన్నారు. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను స్పష్టంగా సభలో వినిపించారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఏ ఒక్క గ్రామ సభలో కూడా అధికారులు



ఇన్ని రేషన్ కార్డులు ఇస్తామని ఇన్ని ఇల్లు ఇస్తామని ప్రజలకు సమాధానం చెప్పలేక తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహించారని అన్నారు. పోలీసులను ఉపయోగించుకొని గ్రామాలలో గ్రామ సభలను నడిపే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వందని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్.తునికి సాయిలు. ఎక్స్ ఎంపీటీసీ ఆంగోత్ నరేష్. ఎక్స్ సర్పంచ్ వీరోజీ.సుధాకర్. గోపగాని వెంకన్న. బొజ్జ సాయికిరణ్.లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు... వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

*మోతె .. జనవరి 24 ప్రభాతవార్త .*

.ఫిబ్రవరి 7 న హైద్రాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం జయ ప్రదం చేయాలని యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మాదిగ అనుబంధ సంఘాల సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆద్వర్యం లో సుమారు మూడు దశాబ్దాల కాలం గా విరామం ఎరుగక మాదిగ మాదిగ ఉపకూ లలకు దక్క వలసిన సమాన వాటా కోసం పోరాటం చేయడం జరిగిందని పోరాటం ఫలితంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరకు చేసి తీరుతామని చెప్పారని వన్ మెన్ కమిషన్ వేయడం జరిగిందని తెలిపారు .వర్గీకరణ ను అడ్డుకునే శక్తులకు కను విప్పు కలిగే విధంగా ఫిబ్రవరి 7 న హైద్రాబాద్ పట్టణం లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల భారీ ప్రదర్శన కు తరలి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమం లో యం అర్ పి యస్ మండల కన్వీనర్ జిల్లా పల్లి లెనిన్



,గ్రామ మాజీ ఉప సర్పంచ్ దోసపాటి రాములు, యం జె ఎఫ్ జిల్లా నాయకులు జిల్లా పల్లి శివ కృష్ణ, ఏ ఐ డబ్ల్యూ యు సి జిల్లా చైర్మన్ డి చిరంజీవి, బి అర్ యస్ యూత్ అధ్యక్షులు దోసపాటి నరేష్ మాదిగ ,యువ నాయకులు గురిజాల వీరబాబు ,దోసపాటి తరుణ్ ,గురజాల మహేష్, డి నాని బాబు, ఉపేందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

# ముగిసిన గ్రామసభలు

*.మోతె...జనవరి 24, ప్రభాతవార్త.*



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్ల కు సంబంధించిన గ్రామసభలు ముగిశాయి.మండల వ్యాప్తంగా 4 రోజుల పాటు గ్రామసభలు కొనసాగాయి. అయితే.. గ్రామాల లో అక్కడక్కడ జాబితాలో పేరు లేదంటూ పలువురు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని 29 గ్రామపంచాయతీ లలో గ్రామ సభల ద్వారా నూతనంగా 3607 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపి కముగిసిన గ్రామ సభలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి24, ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయనున్నట్లు డిఎల్ పి వో యాదగిరి అన్నారు.శుక్రవారం మండలంలోని లక్కవరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య తో కలిసి పాల్గొన్నారు.ఈ సంధర్భం గా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం గ్రామ సభల్లో తీసుకున్న ధరఖాస్తుదారుల ఇళ్లకు అధికారులు వెళ్లి సర్వే చేసి వారి ఆర్థిక స్థితిగతుల ను బట్టి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయనున్నట్లు చెప్పారు. రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు . మర్రిగూడెం ,లక్కవరం రెండు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో రైతు భరోసా24 , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 219 , కొత్త రేషన్ కార్డుల కోసం 89 , ఇందిరమ్మ ఇల్లు 218 కొత్తగా ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో లావణ్య తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శోభనాద్రి గూడెం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

*చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 24 :*

మండల పరిధిలోనీ శోభనాద్రి గూడెం గ్రామంలో మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 5 లక్షల విఠినిబిళీ నుండి మంజూరైన 5 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాట్లాడారు.. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ దేశినేని హైమావతి రామారావు, పంచాయితీ రాజ్ తిని గోపి, మాజీ ఎంపీపీ జామ చౌక్ల నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ జెట్టి నాగిరెడ్డి, నక్కగూడెం గ్రామ శాఖ శంకరాచారి, గోవిందరెడ్డి, యూత్ నాయకులు సురేందర్, మండల సోషల్ మీడియా కార్తీక్, నరసింహ,ప్రభాకర్ రెడ్డి,నరసింహారావు, సూరంశెట్టి హనుమంతరావు,కన్నా హనుమంతరావు, నేరెళ్ల వెంకయ్య, బొప్పిడి రమేష్, ఎడవెల్లి కాశయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# వేలంపాటలో రూ.6 లక్షల 53 వేలు రాబడి

*మేళ్లచెరువు జనవరి 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో శు క్రవారం మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాల ఐదురోజుల తిరునాళ్ల జాతరలో కొబ్బరికాయలు, లడ్డు ప్రసాదములు అమ్ముకునే హక్కు పొందేందుకు బహిరంగ వేలంపాట జరిగింది. ఈ వేలంపాటలో కొబ్బరికాయలు అమ్ముకున్కెందుకు రూ.2 లక్షల 80 వేలకు నేరేడుచర్లకు చెందిన ఆవుల శ్రీనివాసరావు దక్కించుకున్నారు. లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్ముకునేందుకు రూ.3లక్షల 35వేలకు రేవూరుకు చెందిన మిర్యాల నాగమణి దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలను సేకరించుకునే హక్కు పొందే పాటలో రూ.38 వేలకు నల్లబండగూడెం గ్రామా నికి చెందిన తోట మల్లికార్జున్ దక్కించుకున్నారు. మొత్తం మీద ఆలయమునకు రూ.6 లక్షల 53 వేలు రాబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికా రులు గుజు జల కొండారెడ్డి,లక్ష్మినారాయణ,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధ నశర్మ,శివధన ంజయశర్మ,ఓర ుగంటి నర్సి ంహారావు,సుంకరబొయి న చందర్‌రావు,పసుపులేటి శంభయ్య,చాగంరెడ్డి గోవిందరెడ్డి,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సి ంహారెడ్డితోపాటు ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,భక్తులు పాల్గొ న్నారు.



# నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం



చౌటుప్పల్, జనవరి 24 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలో చివరి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలనలో భాగంగా చివరి రోజు శుక్రవారం మున్సిపాలిటీలోని 11,12,13,15,18 వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేశారు. 11,12,18 వార్డుల్లో నిర్వహించిన వార్డు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. అర్హులైన ప్రతి పేద వాడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, రైతు బీమా, రైతు బరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను వర్తింప జేయడం కోసం నేడు గ్రామ, వార్డుల ప్రత్యేక సభలను ఏర్పాటు చేసి అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు పాటుపడుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక 13వ వార్డులో నిర్వహించిన గ్రామ సభకు స్థానిక కౌన్సిలర్ సుల్తాన్ రాజు అందుబాటులో లేకపోవడంతో వార్డు ప్రత్యేక అధికారులు గ్రామ సభ నిర్వహించే ప్రయత్నం చేశారు. ఈ సభల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, నాయకులు సర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, పెద్దగోని రమేష్‌గౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, పాక చిరంజీవి, బొంగు జంగయ్య, ఎండి.పాషా, నర్సింహ, గోశిక రవి, పాదికాణా చైర్మన్ ఎండి.కరీం, నాయకులు వర్కాల రాము, మునుకుంట్ల సత్యనారాయణ, బత్తుల విప్లవ్‌కుమార్, సందగళ్ల సతీష్‌గౌడ్, టి.రవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, గోశిక వినయ్, గుర్రం వెంకటేశం, కాసోజు మధు, గోవర్దన్‌చారి, సత్యనారాయణ, శంకర్ తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని కొయ్యలగూడెం, పంతంగి, జైకేసారం, డి.నాగారం, దండుమల్కాపురం గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. పంతంగి, దండుమల్కాపురం గ్రామాల్లో కొంత మంది లబ్దిదారులు తమ పేర్లు రాలేదని, గ్రామాల్లో లేని వారి పేర్లు వచ్చాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కొద్ది పాటి ఉద్రిక్త చోటు సుకున్న సమయంలో అధికారులు తాము న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, వ్యవసాయ శాఖ మండల అధికారి ముత్యాల నాగరాజు, ఎంపిఓ అంజిరెడ్డి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు, ఆకుల ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో నూతన షెడ్ నిర్మాణ పనులు ప్రారంభం



చౌటుప్పల్, జనవరి 24 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దాతల సహకారంతో నూతన షెడ్ నిర్మాణ పనులకు శుక్రవారం ఆలయ ప్రతినిధులు శంఖుస్థాపన చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం మాట్లాడుతూ ఆలయంలో ఉన్న పాత షెడ్ పూర్తిగా శిథిలమైందని, దాతల సహకారంతో నూతన షెడ్ నిర్మాణ పనులను చేపట్టడం కోసం ముందుకు వచ్చినట్లు తెలిపారు. షెడ్ నిర్మాణ దాతలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు ఊదరి శ్యామ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, ఉప్పాగుల శ్రీను, కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తూర్పునూరి మల్లేశం, ప్రచార కార్యదర్శి ఆరుట్ల లింగస్వామి, కార్యవర్గ సభ్యులు ఊదరి యాదయ్య, రకిరేకంటి శ్రీశైలం, చెవ్వగోని మహేష్, చామకూర రాజయ్య, గౌరవ సలహాదారులు నాంపల్లి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి ప్రతినిధులు బడుగు మాణిక్యం, ఆలయ పూజారి సంతోష్‌శాస్త్రి తదితరులున్నారు.

# బాలికలు ఉన్నత చదువుతో రాణించి గొప్పస్థాయికి ఎదగాలి

### - జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్



హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)

బాలికలు ఉన్నతమైన చదువులతో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల అండ్ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగరగా జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ప్రతి పోటీలో మహిళలే విజేతలుగా ని లుస్తున్నారని తెలుపుతూ బాలికలు ప్రతి ఒక్కరు విద్యావంతులైతే సమాజాన్ని శాసించే స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం లింగ వివక్షత చట్ట ప్ర కారం నేరమని, గర్భస్థ శిశువు ఆడ, మగ అని నిర్ధారించే పరీక్షలు చట్టప్రకారం నేరమని తెలిపారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొని అ డ్డుకోవాలని ఈ విషయంలో సహకరించడానికి పోలీస్ సిబ్బంది అమ్మాయిలకు ఎప్పుడు రక్షణగా ఉంటారని తెలిపారు. మహిళల రక్షణ కోసం బాల్య వివాహాల ని రోధకచట్టం, ఫోక్సో, నిర్భయ, గృహహింస వంటి ఎన్నో చట్టాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. బాలికలపై లైంగికదాడికి పాల్పడితే కఠిన శిక్షలుంటాయ ని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక విద్య సంక్షేమం కోసం ఎన్నో కార్య క్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. బాలికలు విద్యావంతులైతేనే తమకు న్న రాజ్యాంగ హక్కులేమిటో తెలుసుకోవచ్చని సమాజంలో లింగ వివక్షతను రూపుమాపటానికి నాటి తొలి మహిళ ఉపాధ్యాయినిలు సావిత్రిభాయిపూలే, ఫాతిమా బీబీలను ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని కోరారు. తల్లిదండ్రులు బాలికలను దండించడం కంటే అబ్బాయిలను సక్రమంగా సరైన పద్ధతిలో పెంచి విలు వలను నేర్పినట్లయితే వారు అసాంఘిక శక్తులుగా మారకుండా ఉంటారని, మహిళలపై ఆకృత్యాలు జరిగే అవకాశం ఉండదని తెలిపారు. ప్రతి పురుషుడు విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందనే విషయం అందరికీ తెలుసన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఏజిపిలు రేణు రహనాబేగం, లెక్చరర్ ఎస్ఎం.రఫీ, న్యాయవాదులు రామలక్ష్మారెడ్డి, చెనగాని యాదగిరి, నగేష్ రా ఠోడ్, రమ ణారె వేల్ఫేర్ సాయివంశీ, న్యాయశాఖ సిబ్బం వాలంటీ ర్లు, విద్యా ర్థినిలు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలో 22 నుంచి 28 వార్డుల వరకు చివరిరోజు వార్డు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం నూతన రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులను పట్టణంలో సర్వే ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, 26న రైతుభరోసా అర్హులైనవారి జాబితా విడుదల చేస్తారని అదేరోజున నూతన రేషన్ కార్డుల, ఇల్లు లేని నిరుపేదల ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఅమ లు చేస్తున్న అభివృద్ధి పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం జరిగిందని, ప్రస్తుతం అర్హుల జాబితా రూపొంది ంచడం జరిగిందని, సతీష్, వీరయ్య, అస్సానజీర్, గురవయ్య, గంగరాజు, గుంజా భవాని, నాయకులు చంద్రశేఖర్, ఎడ్ల విజయ్, కం దుల వెంకటేశ్వర్లు, నందిగామ శారద, నిర్మల పాల్గొన్నారు.




# నేడు గాంధీ గ్లోబుల్ ఆధ్వర్యంలో సుస్థిర విజ్ఞాన సదస్సు

### సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకున్న గాంధీ పార్కు

చౌటుప్పల్, జనవరి 24 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గాంధీ పార్కులో శనివారం గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్యలు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయేంత వరకు గ్లోబుల్ ఫ్యామిలీ ప్రతినిధులతో కలిసి సదస్సు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సదస్సుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ సంస్థల చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డిలు హాజరౌతున్నారన్నారు. సుస్థిర విజ్ఞాన సదస్సుకు ప్రకృతి ప్రేమికులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిపి.కృష్ణారావు, మండల కార్యదర్శి ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, వనం మమత, రాజపేట శ్రీలత, ముటుకుల్లోజు నీరజ, పోలోజు జయశ్రీ, ఝాన్సీరాణి, బద్దం స్వప్న, సింగిరెడ్డి రజిత, సువర్ణలక్ష్మి, శారద, షామిని, కీర్తన, అండాలు, విజయలక్ష్మి తదితరులున్నారు.

## బాలికల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 70 మంది విద్యార్థినిలు వివిధ సబ్జక్ట్‌లకు ఉపాధ్యాయులుగా, మరో 15 మంది విద్యార్థినిలు రాష్ట్ర, జిల్లా అధికారులు, మంత్రులుగావేషధారణతో అభినయించి ఒకరోజు ఆయా అధికారాలు, విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా హెమిమా, ఎంఎల్ఏగా ఆసిన్, కలెక్టర్‌గా మౌ నిక, డీఈవోగా నిఖిత, పాఠశాల హెచ్ఎంగా కీర్తనలు నటించి మెప్పించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన నిర్వహించినవిద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద, బాలసాయి లక్ష్మి, శైలజ, విజయ, అపర్ణ, కమలమ్మ, విజయలక్ష్మి, మాధవి, అఖిలాష, కరుణ, జీవన, పి వి.జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

త్రిపురారం ప్రభాతవార్త:

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు శుక్రవారం ముగిశాయి. ఈనెల 26 నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు కొరకు ఈనెల 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారంతో రూపొందించిన అర్హుల ముసాయిదా జాబితా ఆమోదం కొరకు ఈనెల 21 నుండి 24 వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలలో నిర్ణీత సమయంలో నిర్దేశిస్తూ ప్రాంతంలో సంబంధిత బృంద నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ సిబ్బంది ఆయా పథకాలకు లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా నీలాయి గూడెం, రాజేంద్రనగర్, పలుగుతండ, మర్రిగూడెం, సత్యం పహాడ్ తండా, మాటూరు, రూప్లా తండా గ్రామాలలో బృంద నాయకులు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, మండల వ్యవసాయ అధికారి పార్వతి చౌహన్, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, ఏ ఇల్లు గార్లపాటి వెంకటరెడ్డి బోడ మోహన్ గాంధీ, ఏ పీఎం ఎస్.అశోక్ కుమార్, ఏపీ ఓ శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో ఆయా సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఆయా పథకాలకు నూతనంగా దరఖాస్తులు సమర్పించారు. గ్రామ సభలను ఉద్దేశించి ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆయా సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని దీనిపై ఎవరు ఎలాంటి అపోహలు లేకుండా ఆందోళన చెందకుండా గ్రామసభల అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు తమ దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. ప్రజా పాలన గ్రామసభల్లో సుమారు 1150 రేషన్ కార్డులు, 95 రైతు భరోసా, 619 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 57 ఇందిర మ్మ ఇండ్లకొరకు నూతనంగా దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఎం.ఆర్.ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఏ ఆర్ ఐ. జి.సంతోష, ఏ ఈ ఓ లు నాగరాజు, స్వాతి, అబ్దుల్ సమీర్, భారతి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆదాస్ శ్రీనివాస్, ఎండి అజ్మత్, రజియా సుల్తానా పరంధాములు, స్వా తి, శ్రీనివాస్, మమత, అరుణ లతోపాటు మాజీ ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లలకు చదువు చెప్పండి

మాడుగులపల్లి, జనవరి 24 ప్రభాతవార్త

.ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల, కుక్కడం కేజీబీవీ స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో ,జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ మాట్లాడుతూ పిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని చదువులో రాణించాలని బాల్యవివాహాలు చేసుకోరాదని, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పౌష్టికాహారం గురించి పిల్లలకు తెలియజేయడం జరిగింది .వారికి అత్యవసర పరిస్థితులలో ఉపయోగించవలసిన హెల్ప్ లైన్,ల గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫ్కింగ్ లోను కాకూడదని వారికి తెలియజేయడం జరిగింది. బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ,



వసంతకుమారి ,సూపర్వైజర్స్ లక్ష్మి నాగమణి ,రజిని ,మరియు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్ ,అంగన్వాడీ టీచర్స్, ఊర్మిళ, రజిత, కిషోర్ బాలికలు పాల్గొన్నారు

# నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం పథకాలలో మొండి చేయి

వేములపల్లి , జనవరి 24 ప్రభాతవార్త:

ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వాలు ఇస్తామన్న ఆర్థిక పథకాల విషయంలో నిరుపేదలకు అన్యాయం జరుగుతూ ఉన్నది దీనికి ముఖ్య కారణం ఏ ప్రభుత్వం వచ్చినా అధికార యంత్రాంగం ప్రభుత్వానికి అధికార పార్టీ వారు చెప్పిన వారికి అనుకూలంగా మారి కనీస ధర్మం పాటించకపోవడం వలన నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతూ ఉన్నది దీనికి నిదర్శనం ప్రస్తుతం గ్రామసభల లబ్ధిదారుల ఎంపికలు అధికారులు గ్రామసభలతో తమ పని అయిపోయిందని ఊపిరి పీల్చుకుంటున్నారు అధికార పార్టీ వారేమో మేము అనుకున్న పంతం నెగ్గిందని తీర్చుకుంటున్నారు కానీ గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయడంలో అన్యాయం



జరిగిందని ప్రజలు గ్రామాలలో అసంతృప్తితో లగిరిపోతున్నారు కాబట్టి మళ్ళీ ఈ పథకాలను లబ్ధిదారులు ఎంపికలను పరిశీలిస్తూ నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి గారు ఈరోజు వేములపల్లి లో సిపిఎం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కోరినారు వారి వెంట మండల కమిటీ సభ్యులు వడ్డా గాని సైదులు నాయకులు మల్లేష్ రాము నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకొరిగేదేమీ లేదు

రాజాపేట, జనవరి 24 ప్రభాతవార్త



ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం టైంపాస్ కోసమే మాత్రమేనని ప్రజలకు ఒరిగేదేమీ లేదని, దరఖాస్తు దారుల తప్పుల తడక జాబితా తో కాంగ్రెస్ ప్రభుత్వం రంగు బయటపడుతోందని రాజపేట, చల్లూరు గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు నాయకులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేసి విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న నాలుగు పథకాల జాబితా కూడా సరిగా లేకపోవడం, కొత్తగా దరఖాస్తులు చేసుకోమనడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శించారు. గ్రామసభల్లో మాత్రమే లబ్ధిదారుల ఎంపిక జరగకపోతే తర్వాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల బందోబస్తు మధ్య గ్రామసభలు నిర్వహించడం, ప్రజలు ప్రశ్నిస్తున్న సమయంలో పోలీసులు కల్పించుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం తీరును బయట పెట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకునిగా కొనసాగుతున్న గొల్లన్న నరసింహులు కూడా ప్రజా పాలన గ్రామసభ నిర్వహణ, జాబితా పట్ల తీవ్రంగా విమర్శించారు. నిజమైన పేదవారికి, అర్హులకు పథకాలు దక్కకుండా, అనర్హులకు అధికారులు లబ్ధిదారుగా ఎంపిక చేసే అవకాశం ఉందని విమర్శించారు. రాజపేటలో జరిగిన కార్యక్రమంలో బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు కూడా పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు రాజపేట ప్రజా పాలన గ్రామసభ ప్రజల ఆగ్రహం నిరసన తీవ్ర విమర్శల మధ్య పోలీసుల బందోబస్తు మధ్య సాగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ , రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, రాజు, గొల్లిన నర్సింలు, మాజీ ఎంపీపీ ఉట్కూరు మాధవి రాములు గౌడ్, చింతల దాస్, బిజెపి నాయకులు కుమ్మరి లక్ష్మణ్ ఎర్రగోకుల వినోద్, బిడిద కృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, బిళ్ళకుదురు రాజు తదితరులు గ్రామసభల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని బేగంపేట పారుపల్లి కుర్రారం చల్లూరు రాజపేట గ్రామాలలో చివరి రోజు గ్రామసభలు జరిగాయి. మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ దామోదర్ ఎంపీడీవో నాగవేణి ఎంపీవో ఆవుల కిషన్ ఏవో పద్మజ, ఎంఈఓ చందా రమేష్ టీం లీడర్లుగా వ్యవహరించారు. ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు 23 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగినట్లు ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తెలిపారు. నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీ పత్రాల వివరాలను కలెక్టర్ కార్యాలయానికి పంపనున్నట్లు చెప్పారు.

# శ్రీదుర్గాదేవి సన్నిధిన ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు జనవరి 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా మేళ్లచెరువులో ఆటల పోటీలు

మేళ్లచెరువు జనవరి 24 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తోపాటు పలు రకాలకు చెందిన ఆటల పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి,పొనగండ్ల నారపురెడ్డి,బొగ్గవరపు శ్రీనివాసరావు,సత్యనారాయణ ప్రసాద్,శ్రీమన్నారాయణ,మోహన్‌లాల్,రషీద్,నర్సింహారావు,శాంతి,సునితకుమారి,రమాదేవి,శైలజ,త్రివాణి,రాజశేఖర్,అనసూర్యతోపాటు విద్యార్థులు,స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఓపెన్ ప్రవేశాలకు మరోసారి అవకాశం

త్రిపురారం. ప్రభాతవార్త:

ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాల కొరకు తత్కాల్ పథకం కింద మరోసారి అవకాశం కల్పించినట్లు ఓపెన్ స్కూల్ సమన్వయకర్త ఉమ్మడి సైదిరెడ్డి, సహాయ సమన్వయకర్త మా లోతు దశరథ నాయక్ లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు గడువు ముగిసినప్పటికీ అభ్యర్థుల కోర్సు పూర్తి కొరకు ఇప్పటివరకు దరఖాస్తు చేయని ఆసక్తిగలవారు తత్కాల్ పథకం కింద ఈనెల 27, 28,29 తేదీల్లో ప్రవేశం పొందే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్దేశించిన నిర్ణీత దరఖాస్తులను అవసరమైన ధృవపత్రాలతో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అ దనపు సమాచారం కొరకు98 49573 645,8 555917912 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలన్నారు.

# సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం

రాజాపేట, జనవరి 24 ప్రభాతవార్త

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన సాగునీరు హామిని వెంటనే నెరవేర్చుకొని మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రైతుల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని రాజపేట మండల రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ స్పష్టం చేశారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన గ్రామసభ ప్రత్యేక అధికారి ఆవుల కిషన్ రైతులందరూ కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. మండలంలో ఉన్న అన్ని చెరువులకు నీళ్లు రావాలని గ్రామసభలో గ్రామసభలో తీర్మానం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ ఊట్కూరు అశోక్ గౌడ్, చలమల్లపల్లి లక్ష్మణ్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, నాగపురి పుల్లయ్య, ఎర్రగోకుల వినోద్, రేగు ఎల్లయ్య, చింతల దేవదాసు, దోమల బాల పోచయ్య, అంకతి సుదర్శన్, బిళ్ళకుదురు రాజు, కృష్ణ ఇంకా 50 మంది రైతులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ నినాదాలు చేశారు. రాజపేట మండల రైతులు ప్రజల అందరి కోరికే అయిన సాగునీటిని రప్పించాలని, రాజకీయాలు చేయొద్దని కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

బీబీనగర్ జనవరి 24, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని రాయరావుపేట మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డికి జాబితాలో పేర్లురాని అర్హులైన నిరుపేదల దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామసభల్లో వెల్లడించిన జాబితాలో నిజమైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించలేదని అన్నారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. సంక్షేమ పథకాలను బేధాభిప్రాయాలు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం, అధికారులు అందజేయాలని కోరారు. ఇల్లు లేని కిరాయి ఇంటిలో ఉంటున్న వారిని విస్మరించారని, ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం స్థలాలను కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు ప్రకటించిన పేర్లతోపాటు తిరిగి దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల సుదర్శన్, రంగోల్ల నాగేష్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు

గుండాల జనవరి 24 (ప్రభాతవార్త):



అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. శుక్రవారం రోజు గుండాల మండలం లోని ప్రజాపాలన గ్రామ సభ లో పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు, ప్రతి అర్హులైన లబ్దిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు., గ్రామ సభలో లబ్దిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్దిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభనునిర్వహిస్తున్నామన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదులక్షలతోకట్టిస్తామన్నారు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజాపాలనగ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించిగుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ , ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి వివిధ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. అర్హులైన వారికీ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసి, గుంట భూమి లేని నిరుపేద కుటుంబాలకు రెండు విడతలుగా మొదట విడతలో 6 వేల రూపాయలు, రెండో విడతల 6 వేల రూపాయలు, సంవత్సరానికి 12 వేలు ఈ పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమి ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా అర్హులైన వారికి ఇల్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెమంతల విమల వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ జల కుమారి, మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ రెడ్డి ,ఎండిఓ శంకరయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెంసంజీవరెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, నాయకులు వీరసరపు యాదగిరి గౌడ్, ఏలూరి రాంరెడ్డి, కుమ్మరి కుంట్ల రాజారత్నం, డాక్టర్ పొడిచేటి వెంకన్న ,షరీఫోద్దీన్, కోడపర్తి భాస్కర్, ఇమ్మడి దశరథ ,సంగి వేణుగోపాల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాలికల కలలు నిజమయ్యే సమాజం కోసం కృషి చేయాలి

బీబీనగర్ జనవరి 24, (ప్రభాతవార్త):




బాలికల కలలు నిజమయ్యే సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహాత్మా జ్యోతిబా పూలె బి. సి సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించి బాల్య వివాహాల నిషేధం, బాల కార్మిక నిర్మూలన, విద్యా హక్కు చట్టం, అక్రమ రవాణ, న్యాయ సహాయం, పిల్లలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవల పథకం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాదవి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజశేఖర్, ప్రకాష్ రెడ్డి, సాయి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, పి. ఎల్. వి రాంబాయి పాల్గొన్నారు.

## రేపటితో ముగియనున్న మున్సిపాలిటీల పాలకవర్గం

## పాల ప్రత్యేక అధికారుల కేటాయింపు పై కసరత్తుపూరి

భువనగిరి, జనవరి 24 (ప్రభాతవార్త)

రేపటితో మున్సిపాలిటీలకు ఎన్నికైన పాలకవర్గాల పదవీకాలం ముగుస్తుంది. ఇందుకు సంబంధించిన ప్రత్యేకమైన ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి జిల్లా స్థాయి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మున్సిపాలిటీలకు ఎన్నికైన పాలకవర్గాల గడువు ఆదివారంతో ముగుస్తుండడంతో వారి స్థానములో ప్రత్యేక అధికారులను నియమించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తును పూర్తి చేసినట్లు సమాచారం .ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం రేపటితో ముగుస్తుంది. నల్గొండ జిల్లాలోని 33 మండలాల పరిధిలో 8 మున్సిపాలిటీలు ,భువనగిరి జిల్లాలోని 17 మండలాల పరిధిలో 6 ఆరు మున్సిపాలిటీలు, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల పరిధిలో ఐదు మున్సిపాలిటీలు కొనసాగుతున్నాయి .ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గల 19 మున్సిపాలిటీ పరిధిలో 407 వార్డులు కొనసాగుతున్నాయి. వీరి పదవి కాలం రేపటితో ముగియనుండడంతో సోమవారం నుంచి మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది

## అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు

రామన్నపేట జనవరి 24 (ప్రభాతవార్త)



అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లంకి రామన్నపేట గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. ఆకలైన ప్రతి పేదవాడికి అన్నం పెట్టడమే కోసమే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం త్వరలో అందివ్వబోతున్నామని తెలిపారు. భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12,000 కాంగ్రెస్ ప్రభుత్వం అందివ్వబోతుందని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తామన్నారు. ప్రజల్లో ఉన్న అభద్రత భావాన్ని తొలగించడం కోసమే ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేసిందన్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని అవసరమైతే అఖిలపక్ష పార్టీలతో కమిటీ వేసి నిజమైన పేదవాడికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా పథకాలకు లిస్టులో పేరు రాని వాళ్ళు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత లేని వారి పేర్లు లిస్టులో వస్తే తొలగించి అర్హుల పేర్లను నమోదు చేస్తామని అన్నారు. మీ కష్టాలను తీర్చే బాధ్యత మాదని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మాకు స్వయంగా కలవవచ్చునని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరయ్యాయని ఇంకా అదనంగా ఇండ్ల కోసం కృషి చేస్తామని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు ఇవ్వడంలో వెనుకబడ్డామని వీటిని అధిగమించడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామ సభలలో ఎలాంటి రాజకీయం చేయదలచుకోలేదని, పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాసిల్దార్ సి లాల్ బహదూర్, మాజీ జెడ్పిటిసి జినుకల వసంత ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు గంగుల రాజిరెడ్డి, బత్తుల కృష్ణ, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు శిరీష పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీలు ఎండి రెహాన్, వనం హర్షిని చంద్రశేఖర్, మహమ్మద్ జమీరుద్దీన్, మేక అశోక్ రెడ్డి, ఊట్కూరి నరసింహ, జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, జెల్లా వెంకటేశం, మీర్జా ఫజల్ బే, మోటే రమేష్, మేడి శంకరయ్య, ఎండి అక్రమ్, ఎర్ర శేఖర్, కూనూరు కృష్ణ, బత్తుల నవీన్, ఎటెల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం కృష్ణ వాటర్ లీకేజీ


భువనగిరి రూరల్ జనవరి 24 (ప్రభాతవార్త):



కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజీ అవుతుండడంతో అండర్పాస్ లో నీరు నిలువడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ సమీపంలోని అండర్ పాస్ పైన ఉన్న కృష్ణ వాటర్ పైప్ లైన్ లీకేజీని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి, మరమ్మత్తులు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి లీకేజ్ వాటర్ ని మరమ్మత్తులు చేసి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, సిపిఎం పట్టణ నాయకులు చింతల శివ, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

రామన్నపేట, జనవరి 24 (ప్రభాతవార్త)



మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నాడు రామన్నపేట మండలంలోని స్థానిక జెపి పంక్షన్ హాలో నిర్వహించిన మదర్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో ఆర్గనైజర్ సంధ్యారెడ్డి నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ పొందిన 1500 మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వనం చంద్రశేఖర్, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, సాల్వేరు రోజా లింగం, ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రమ్, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

....ఆలేరు జనవరి 24 (ప్రభాతవార్త

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని టి పి సి సి ఓ బి సి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో టిపిసిసి చైర్మన్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమ్మంపల్లి శ్రీరాములు, ఎగ్గిడి సాగర్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

